PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 21-2-1973, Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 312, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

304 229

ప్రతి శుక్రవారం ఆంధ్రసచిత్ర వారపత్రిక తప్పక చదవండి
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.

అందమైన వజ్రములు
స్వి గుతీక్షతమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీచే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
జి. ఫాల్కాల్ & కంపెనీ
నగలు చేయువారు, రిటేల్ బజారు, మద్రాసు-3.

రైల్వేసరకులరవాణారేట్లు,ప్రయాణఛార్జీలపెంపు

లోక్‌సభలో రైల్వే బడ్జెట్ ప్రతిపాదిస్తూ మిశ్రా వెల్లడి: రు. 44.35 కోట్ల మేరకు అదనపు ఆదాయం

3వ తరగతి ప్రయాణపు ఛార్జీలు స్వల్పంగా పెరుగుదల

హెచ్చు తరగతి టికెట్లపై 10 శాతం హెచ్చింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:

రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో 1973-74 సంవత్సరం రైల్వేబడ్జెట్ ప్రతిపాదిస్తూ, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 44.35 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం లభించే విధంగా రైల్వే ప్రయాణపు చార్జీలు, సరకుల రవాణారేట్లు పెంచాలని తలపెట్టినట్టు ప్రకటించారు.

అయితే మూడవ తరగతి ప్రయాణపు చార్జీల పెరుగుదల స్వల్పమని, సరకుల రవాణా రేట్ల పెంపు ఆహారధాన్యాలు, ఉప్పు, కాయధాన్యాలు, కిరసనాయలకు వర్తించదని రైల్వేమంత్రి వెల్లడించారు. మూడవ తరగతి ప్రయాణపు చార్జీలు మొదటి 15 కిలోమీటర్లు పైబడిన దూరానికి ఒక టికెట్టుకు 5 నుంచి 25 పైసల వరకు పెంచాలని తలపెట్టారు.

ఈ అదనపు ఆదాయంతో బడ్జెట్ 25.01 కోట్ల రూపాయల మిగులు చూపుతుంది. కాని ఖర్చులకు కేటాయింపులు జరిగిన తర్వాత వాస్తవంగా బడ్జెట్‌లో 8.65 కోట్ల రూపాయల లోటు ఏర్పడుతుంది. ఆదాయాలు మెరుగుపరచుకొనడం, నిర్వహణ సామర్థ్యం పెంపొందించుకొనడం ద్వారా ఈ లోటును భర్తీ చేయాలని తలపెట్టారు.

ఆర్థిక మంత్రి 1973-74 సంవత్సరానికి సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు 1973 ఏప్రిల్ 1 నుంచి వర్తించే విధంగా రైల్వే ప్రయాణాల చార్జీలపై పన్ను ఉపసంహరిస్తూ ప్రకటించగలరని, ఈ మేరకు ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని రైల్వే మంత్రి తెలియజేశారు.

(బంగ్లాదేశ్ శరణార్థుల సహాయంకోసం చేసే ఖర్చును భరించేందుకు తీసుకున్న చర్యలలో భాగంగా లోగడ ఈ పన్ను విధించడం జరిగింది).

మూడవ తరగతి ప్రయాణికుల చార్జీలు ఇప్పుడు మొదట 15 కిలోమీటర్లకు పైబడిన దూరానికి ఒక టికెట్‌కు 5 నుంచి 25 పైసలవరకు పెంచాలని తలపెట్టారు. దూరాన్నిబట్టి ఈ చార్జీల పెంపుదల వుంటుంది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణానికి చార్జీల పెరుగుదల మరికొంత ఎక్కువగా వుంటుంది.

5 రూపాయలవరకు మూడవతరగతి సీజన్ టికెట్లు విషయంలో చార్జీల పెరుగుదలవుండదు.

అయిదురూపాయలు చార్జీ మించివుండే మూడవతరగతి సెలవారీ సీజన్ టికెట్లపై చార్జీ 50 పైసలు పెంచాలని తలపెట్టారు.

ఈ చార్జీల పెరుగుదలవల్ల 21.25 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం లభిస్తుంది, ఇందులో 12 కోట్ల రూపాయల మేరకు ఇదివరకు ప్రయాణాల చార్జీలపై పన్ను రూపంలో వసూలుచేయడం జరుగుతోంది. అందుచేత మూడవతరగతి ప్రయాణికుల చార్జీలు పెంపుదలవల్ల అదనంగా వసూలుచేసే మొత్తం 9.25 కోట్ల రూపాయలు మాత్రమే.

ప్రీమియర్ మెయిల్, కల్కా—పూరీ మెయిల్, జి. టి. ఎక్స్‌ప్రెస్, తాజా ఎక్స్‌ప్రెస్‌వంటి కొన్ని సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల రేట్లకు ప్రత్యేకవైన అనుబంధపు చార్జీ వసూలుచేయాలని తలపెట్టారు. రెండు రాజధాని ఎక్స్‌ప్రెస్‌ల చార్జీలు కూడా సవరిస్తారు.

ప్రయాణికుల చార్జీలు పెంపుదలవల్ల మొత్తం 26.20 కోట్ల రూపాయల ఆదాయంవస్తుంది.

సరుకుల రవాణా రేట్ల విషయంలో 57.5 ఆ క్రింది స్థాయి వర్గ సరుకుల వస్తువులు, సరకుల విషయంలో ప్రస్తుతం నెలకొన్న ద్రవ్యోల్బణపు పోరణలు పెరగబోవని శ్రీ మిశ్రా అన్నారు.

1972—73 సంవత్సరం సవరించిన అంచనాలు 12.40కోట్ల రూపాయల మిగులు చూపుతున్నది. మొదటి అంచనా 32.53 కోట్ల రూపాయల మిగులు చూపింది.

ప్రస్తుత సంవత్సర సరకుల రవాణా 95 లక్షల టన్నుల మేరకు అదనంగా పెరగగలదన్న అంచనా ఆధారంగా ఈ ఏడాది సరకుల రవాణాపై ఆదాయం అంచనా వేయడం జరిగింది. ఈ దోరణిని బట్టి ప్రయాణికుల చార్జీలల్లో ఆదాయం మొదట చేసిన అంచనాల కంటే 14.12 కోట్ల రూపాయలు ఎక్కువగా వుండగలదని భావించబడింది.

కాని సరకుల రవాణా పెరుగుదల 56.4 లక్షలకు మించక పోవచ్చు.

హెచ్చు తరగతి ప్రయాణికుల చార్జీలను ఒకవైపు ప్రయాణపు టికెట్‌పై 10 శాతం పెంచాలని తలపెట్టారు.

రవాణా రేట్ల పెంపుదలవల్ల 18.15 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం రాగలదని భావించబడుతున్నది.

ఈ సరకుల రవాణా రేట్ల పెంపుదలవల్ల

ఆహారధాన్యాలు ఉప్పు పప్పులు కిరోసిన్ రవాణా రేట్లు పెరగవు

— రైల్వేమంత్రి హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రైల్వేమంత్రి శ్రీ లలిత్‌నారాయణ్ మిశ్రా నేడు లోక్‌సభకు 1973-74 రైల్వే బడ్జెట్‌ను సమర్పిస్తూ, సరుకు రవాణా రేట్లు, ప్రయాణికుల చార్జీలు పరిమితంగా సవరించబడలేదని తెల్పారు. 1973 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి రాగల ఈ సవరణల వల్ల అదనంగా రు. 44.35 కోట్ల ఆదాయం రాగలదని అంచనా వేయబడింది.

అయితే మూడవ తరగతి ప్రయాణికుల చార్జీలలో పెరుగుదల స్వల్పంగా మాత్రమే ఉంటుంది. ఆహారధాన్యాలు, ఉప్పు, పప్పుల కిరోసిన్ రవాణా చార్జీలు పెరుగవు. సరకుల రవాణా రేట్లను ఈ విధంగా పెంచడం ప్రవ్యోల్బణానికి దోహదకారి కాదన్న నమ్మకం వున్నదని శ్రీ మిశ్రా చెప్పారు.

అదనపు ఆదాయం రావడం వల్ల రు. 25.01 కోట్ల మేరకు బడ్జెట్ మిగులు ఉంటుంది. అయితే రు. 33.66 కోట్ల మేరకు అప్పులు ఉన్నందున ఈ మిగులు అంతరించి బడ్జెట్‌లో రు. 8.65 కోట్ల మేరకు లోటు వస్తుంది. రైల్వేలు తమ వర్తన పెంచుకుని మరింత సమర్థవంతంగా పని చేసి, ఈ లోటును భర్తీ చేసుకొనగలవని నాకు నమ్మకమున్నట్టు మంత్రి తెలియజేశారు.

రైల్వే సంఘం త్వరలో నివేదిక ఇంకా అందలేదనీ, అందువల్ల దాని మూలంగా వచ్చే మార్పులన్ని సూపర్ న్యూమరరీ పద్ధతిలో పరిగణనలోకి తీసుకొనలేదనీ మంత్రి చెప్పారు. రైల్వే సిబ్బంది వేతనాలను ఏ మేరకు పెంచితే ఆ మేరకు అదనపు వనరులు చూసుకొనవలసి వస్తుందనీ అవసరమైన నిధుల కోసమైతే తాము, సభవారిని మళ్లీ అర్థించవచ్చునని వివరించారు.

రైల్వేశాఖను స్వీకరించిన కొద్ది రోజుల లోనే రైల్వే బడ్జెట్‌ను సమర్పించవలసి వుంటుందని అవసరమైన నిధుల కోసమైతే తాము, సభవారిని మళ్లీ అర్థించవచ్చునని వివరించారు.

రైల్వేశాఖను స్వీకరించిన కొద్ది రోజుల లోనే రైల్వే బడ్జెట్‌ను సమర్పించవలసి

లోక్‌సభలో మంత్రి ప్రకటన

ఆంధ్రలో ఉద్యమంవల్ల రైల్వేలకు రు. 19 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనలపై గత నాలుగు నెలలుగా జరుగుతున్న ఆందోళన ఫలితంగా స్టేషనుపరు రైళ్ల రద్దు వల్లను, గూడ్సు రైళ్ల రాక పోకలు దెబ్బతినడంవల్లను 18 కోట్ల రూపాయలు నష్టం వచ్చినదని రైల్వే సహాయ విద్యుత్సంపదల శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఫయీజ్ బరేహ్ ముగ్గురు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రైలు టిక్కెట్ రేట్లు కొద్దిగా పెరుగుదల

ప్రయాణికుల చార్జీలను పెంచినందువల్ల మూడవ తరగతి ప్రయాణికులపై కొద్దిపాటి భారం అదనంగా పడిందని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో చెప్పారు.

గూడ్సు రవాణా రేట్లను, ప్రయాణికుల చార్జీలను పెంచడం ద్వారా అదనంగా 44.35 కోట్లు రాబడి వస్తుంది. దీనిలో మూడవ తరగతి ప్రయాణికుల ద్వారా రు. 21.25 కోట్లు లభిస్తుంది. ఈ మొత్తం ఇప్పటికే రు 12 కోట్ల మేరకు ప్రయాణ చార్జీల సుంకం ద్వారా వసూలు చేయబడింది. ఇక మిగతా రు 9.25 కోట్లు వసూలు కావలసి ఉంది.

మూడవ తరగతి ప్రయాణికులకు మొదటి 15 కిలోమీటర్ల వరకు చార్జీ పెంచలేదు. నెయ్యి కిలో మీటర్లకు ప్రయాణ చార్జీ 20 పైసలు పెరిగింది. అయినా మూడవ తరగతి ప్రయాణికులకు [illegible] రుంలోను చార్జీపై 25 పైసలు మించి వసూలు చేయరు.

సబర్బన్ రైళ్లలోను, నాన్ సబర్బన్ రైళ్లలోను వెలసరి సీజను టిక్కెట్ ఛార్జీ 5 రూపాయల మేరకు పెంచబడలేదు.

మెయిల్, ఎక్స్‌ప్రెస్ విషయంలో దూరప్రయాణానికి ఛార్జీపై 95 పైసలకు మించివేయలేదు.

మామూలురైళ్లలో 1600, కి.మీ.లు అంతకు మించిన ప్రయాణం చేసే మూడవ తరగతి ప్రయాణికులు ఇప్పటి ఛార్జీకంటే తక్కువే చెల్లించవలసి ఉంటుంది. మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మూడవ తరగతిలో ప్రయాణికులకు ఛార్జీ 3200 కిలోమీటర్ల దూరం తర్వాత తగ్గిపోతుంది.

లోక్‌సభలో సి పి. ఐ. మినహా అన్ని ప్రతిపక్షాల వాకౌట్

ఆంధ్రోద్యమంపై వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణపట్ల నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఆంధ్రోద్యమంపైన హర్యానా ఉపాధ్యాయుల ఆందోళనపైన వచ్చిన వాయిదా తీర్మానాలకు అనుమతి నిరాకరిస్తూ, సభాపతి ఇచ్చిన తీర్పునకు నిరసనగా శుక్రవారం లోక్‌సభలో సి. పి. ఐ. మినహా మిగతా ప్రతిపక్షాలన్నీ వాకౌట్ జరిపాయి.

రాష్ట్రపతి ప్రసంగంపైన, బడ్జెట్‌పైన చర్చ సందర్భంగా చర్చ జరపాలని ప్రభుత్వాన్ని అభిశంసించడానికి తగినన్ని అవకాశాలు ఉంటాయి కాబట్టి, ప్రస్తుతం కొనసాగుతున్న విషయాలపై వాయిదా తీర్మానాన్ని తాము అనుమతించజాలమని సభాపతి శ్రీ ధిల్లాన్ అన్నారు.

జంటనగరాలలో ఆంధ్రులనిరాహారదీక్షల

హైదరాబాదు, ఫిబ్రవరి 20: హైదరాబాద్‌లోని ఆంధ్ర ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితివారి ఆధ్వర్యంలో సంజీవరెడ్డి కాలనీ వాసులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు నిన్నటి నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

శ్రీయుతులు కె. భాస్కరరావు, ఎ. కృష్ణమూర్తి, ఎన్. వి. రమణమూర్తి, సి. దేవప్రియులు నిన్న నిరాహారదీక్ష ప్రారంభించారు.

శ్రీయుతులు వి. శ్రీరాములు, కె.సత్యమూర్తి, కె. వి. సూర్యనారాయణలు ప్రసంగించారు.

"అయితే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వచ్చేవరకు మన యింట్లో నాకు కాఫీ దక్కదన్నమాట!"

27, 28 తేదీలలో తెలంగాణా గెజిటెడ్ అధికారుల సమ్మె

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోరుతూ సమ్మె సాగిస్తున్న తెలంగాణా ఉద్యోగులకు మద్దతుగా ఈ నెల 27 28 తేదీలలో సమ్మె సాగించాలని తెలంగాణా గెజిటెడ్ అధికారుల కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

డాక్టర్లు, ఇంజనీర్లు, వెటర్నరీ అసిస్టెంటులు, సర్జనులు, తహసీల్దారులు వ్యవసాయ అసిస్టెంటులు గెజిటెడ్ అధ్యాపకులు సెక్షన్ అధికారులు, ఇతర గెజిటెడ్ అధికారులు సమ్మెలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

ప్రస్తుత అనావృష్టి విద్యుత్ కొరత పరిస్థితుల దృష్ట్యా విద్యుత్ శాఖవారిని ఆ రెండు రోజుల పనికి హాజరు కావిస్తామని నిర్ణయించారు. కూడా.

—:o:—

ఉద్యోగుల నిధికి రు 70 వేల డిపాజిట్

ఆడిటర్‌ల సమితి వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 20: ఆంధ్ర తెలంగాణా ఆడిటర్‌ల స్థాయీ సమితి కృషి వలన సమ్మె చేస్తున్న ఉద్యోగులకు ఋణ సహాయం నిమిత్తంఏర్పాటు చేయబడిన నిధికి శ్రీ కాజ కుటుంబరావు అండ్‌సన్ రు 5వేలు, శ్రీ కె. సత్యనారాయణ రు 55000, విజయవాడ బిరన్ ఎసోసియేషన్ తరపున రు 10 వేలు బ్యాంకు డిపాజిట్‌ల ద్వారా మొత్తం రు 70 వేలు నేడు సహాయంగా అందింది. కాగాడిపాజిట్‌ల మొత్తం లక్షపడ్డ నిమిషమేల జరువడంలు అయింది అని అధ్యక్షులు తెలిపారు.

ఇది వీరు ఋణ సదుపాయానికై బ్యాంకులో వేస్తారు.

హైదరాబాదు, ఫిబ్రవరి 20: జిల్లా పరిషత్తు సంఘాలుతీర్పరాజ కార్మికులు శ్రీ పి. లక్ష్మీదాస్ అధ్యక్షతను సమావేశమై తమను పనులనుంచి తొలగించడాన్ని నిలిపివేయాలనీ తమ సర్వీసును రెగ్యులర్ చేయాలని కోరుతూ తీర్మానించారు. ఆ తర్వాత వీరు పూర్తిగింపుగా నెల్లి చీఫ్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నడక

విజయవాడ, ఫిబ్రవరి 20: రేపటినుంచీ 53, 54 నెంబర్ల ఎక్స్‌ప్రెస్‌లు (హైదరాబాద్—మద్రాసు) 15, 16 నెంబర్ల ఎక్స్‌ప్రెస్‌లు (న్యూఢిల్లీ—మద్రాసులమధ్య బి.టి) నడపటం ప్రారంభమవుతాయని, విజయవాడ డివిజనల్ రైల్వే అధికారులు ప్రకటించారు.

వేసవిలో స్కూలు వేళలు

హైదరాబాదు, ఫిబ్రవరి 20: వచ్చే వేసవి కాలంలో అన్ని స్కూళ్లు, అన్ని పిరియడులు ఫిబ్రవరి 22 నుంచి ఉదయంపూట మాత్రమే 8 గం. ల నుంచి 12—30 గం.ల వరకు పని చేయగలవని విద్యాశాఖ డైరెక్టరు ప్రకటించారు.

పార్లమెంటులో ఆంధ్ర ఎం.పి.ల ప్రవర్తన

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటులోని కాంగ్రెస్ పక్షసభ్యులు కొందరు ప్రతిపక్షాలలో కూర్చుంటామని చెప్పి ఆ విధంగా చేయక పోవడం సంచిత అని శాసనసభలో సభ్యుడు శ్రీ పి. భుజంగరావు నేడొక ప్రకటన చేశారు. ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతి ప్రసంగానికి హాజరు కావడంకు అభినందించారు.

రాష్ట్రంలో పాలక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రత్యేక రాష్ట్రాలలోనే [illegible] అని నేడు [illegible] అయిన కోరారు.

కొంతతడవు ఉచిత వైద్యశాలగా మారిన పోలీస్ స్టేషన్

విజయవాడ, ఫిబ్రవరి 20:— నేటి ఉదయం విజయవాడ మూడవ నెంబర్ పోలీసు స్టేషన్ కొంతతడవు 'ఉచిత వైద్యశాల'గా మారిపోయింది. రోడ్డు రవాణా సంస్థ డిపో ఎదుట నేటికి మూడవసారి వుద్భవమైన పికెటింగ్‌లో వ్యాయవాదులు మున్నగు యితర ప్రముఖులు, స్త్రీలు, యువజనులతో పాటు అరెస్టు అయిన ఏడుగురు ప్రముఖ వైద్యులు పోలీసు స్టేషన్‌లో ఉండి పోయారు. స్థానిక మెడికల్ అసోసియేషన్ హాలులో వైద్యులు నడుపుతున్న 'ఉచిత వైద్యశాల' పర్యవేక్షకులయిన డా. సత్యనారాయణ కూడా వీరిలో ఉన్నారు. అక్కడ "కొన్ని వందల మంది రోగులు" చేరారు. వారిని చూసే నాధుడులేడు. వైద్యులు అంతా అరెస్టు కాబడి ఉన్నారు. ఈ దశలో ఒక 'కాన్పు' కేసు, మరొక అత్యవసరమైన కేసు కూడా వచ్చాయి. ఈ రోగులనందరినీ పోలీసు స్టేషన్‌కు తరిలించారు. పోలీసు వారికి అయిష్టమే అయినా, అత్యంతరమే అయినా, ఈ రోగుల రాకిడిని, అవసరాన్ని తట్టుకోలేక పోయారు.

అక్కడికక్కడే చిన్న ఆసుపత్రిగా మారిపోయింది. 'ఉచిత వైద్యశాల' అంటూ బోర్డు కూడా వెంటనే రాసి పెట్టేశారు. ఒక కాన్పు కేసును, మరొక సీరియస్ కేసును తామే వెంటనే చూసి అవసరమైన చికిత్సకు, మరో ప్రముఖ ఆసుపత్రికి సిఫార్సు చేసి పంపామని, పట్టణ ప్రజా పరిషత్ అధ్యక్షులు కూడా అయిన డా. ఉప్పలపాటి వేంకటరత్నం చెప్పారు.

పోలీసువారు వెలుపలి వారిని లోపలికి రావటాన్ని క్రమబద్ధం చేయలేక సతమత మవుతున్న దశలో లోపలి వారు ముఖ్యంగా పోలీసువారు వెలుపలికి పోకుండా అరెస్ట్ అయిన వారిలో గల బాలికలంతా అడ్డుగోడగా నిలబడి జై ఆంధ్ర నినాదాలు చేశారు.

విజయవాడ ఆర్. టి. సి. బస్‌డిపోవద్ద పికెటింగ్

ప్రముఖ న్యాయవాదులు, వైద్యులు సహా పలువురు మహిళలు అరెస్ట్

మహిళా పికెటర్లపై ఆడ పోలీసుల లాఠీఛార్జీ

విజయవాడ, ఫిబ్రవరి 20: పట్టణంలో ప్రముఖులైన వైద్యులు, న్యాయవాదులు, ఇంకా యితర ఉద్యమ సంస్థల సత్యాగ్రహులు' నేటి ఉదయం రోడ్డు రవాణా సంస్థ బస్సు డిపో వెలువల మార్గం' ఎదుట మహా భీష్మంగా ఉద్భవమైన పికెటింగ్ చేశారు. అరెస్టుచేయబడ్డారు.

నిన్న బంద్‌రోజును మినహాయిస్తే నేటికి విజయవాడలో వరుసగా యిది మూడవ రోజు పికెటింగ్ అవుతుంది. కారణచేదులో సంయుక్త కార్యాచరణ సమితి వారి నిర్ణయాలను "ఉద్యమానికి" వెన్నుపోటుగా అభివర్ణించిన మేధావి వర్గం వారు ఎడతెగని దీక్షతో నేటి ఉదయం 8 గంటల నుంచే ఏలూరురోడ్డుపైగల ఆర్. టి. సి. డిపో గేటుకు అడ్డంగా పడుకున్నారు. వీరినందరినీ కూడా పోలీసులు అక్షరాలా "ఎత్తి లారీలో పెట్టి" పోలీసు స్టేషన్‌కు తీసుకు పోయారు.

అరెస్ట్ అయిన వారిలో ఏడుగురువైద్యులు పరిహేసుకుంటి న్యాయవాదులు, వైద్యవిద్యార్థినీ విద్యార్థులు, యితర మహిళలు మొత్తం సందమందికి పైగా ఉన్నారు.

వైద్యులను నిర్బంధం లో కి తీసుకున్నందువల్ల ఉచితవైద్యశాలకు కలిగిన యిబ్బందిని "కొంతలో కొంత పోలీసు స్టేషన్‌లోనే వైద్యులు విద్యార్థులు యితరుల సహాయంతో తీర్చుకలిగారుగాని పూర్తిగా రోగులకు నిత్యమూ అందే వైద్య సదుపాయ చికిత్స అందలేదు."

నేటి ఉదయం పత్రికా ప్రతినిధులుస్థానిక 3వ నెంబర్ పోలీసుస్టేషన్‌లోని స్థితి చూసినప్పుడు 5 గురు ఇంజనీరింగ్ విద్యార్థులు 16 మంది స్త్రీలు సహా 54 మంది అరెస్ట్ అయి ఉన్నారు. వీరుగాక మరి కొంత మంది మహిళలను—వీరి సంఖ్య సలభై ఏభై దాకా ఉంటుంది. అరెస్ట్ చేసి పట్టణానికి శివారులో ఉన్న "పోలీటెక్నిక్ కళాశాల"లో ఉంచారు.

మహిళలకు గాయాలు

3వ నెంబర్ పోలీసు స్టేషన్‌లో అరెస్టు అయి ఉన్న ఆంధ్ర ప్రజావాహిని మహిళా విభాగం నాయకురాలు శ్రీమతి ముళ్లపూడి కామేశ్వరమ్మ తమ మోకాలిమీద చేతులకు అయిన గాయాలను చూపించారు. తమతో పాటుగా ఉన్న బాలికలలో పలువురికి "ఆడ పోలీసుల దవుర్జన్యకాండవల్ల లాటీదెబ్బలు తగిలాయని" ఆమె అన్నారు.

పలువురు బాలికలు "మా జుట్టు పట్టుకుని మా వోణీలు పట్టుకుని లాగారండీ... వాళ్ల చేతుల్లో యివాళ లాటీలు... నాటితో మమ్మల్ని పాడిచారండీ" అని ఫిర్యాదులు చేశారు.

ఆడపోలీసులతో సత్యాగ్రహులకు ఘర్షణ

బస్ డిపో ఎదుట చేతులు చేతులు ముడిపేసి పికెటింగ్ చేస్తున్న స్త్రీలను లారీలో

మిగతా 6వ పేజీలో

హైకోర్టు న్యాయవాదిపై 'హింస; అక్రమనిర్బంధం'

కృష్ణాజిల్లా అదనపు పోలీస్ సూపరింటెండెంట్‌పై మాజిస్ట్రేట్ కోర్టులో కేసు దాఖలు

విజయవాడ, ఫిబ్రవరి 20: కృష్ణా జిల్లా అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుకుమార్ తనను కొట్టి, చట్ట విరుద్ధంగా నిర్బంధంలో వుంచారని ఆరోపిస్తూ హైకోర్టు న్యాయవాది శ్రీ ఏ. వి. కోటేశ్వరరావు నేడు పట్టణ మూడవ అడిషనల్ జ్యూడిషియల్ మాజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు.

నిందితులు శ్రీ సుకుమారకు కోర్టు ద్వారా సమన్లు జారీచేశారని తెలిసింది. మాజిస్ట్రేటు కేసు నమోదు చేసుకొని మార్చి 5వ తేదీనాటికి వివరణ రాయాలని చేశారు.

మాజిస్ట్రేటు ఈ కేసును భారత శిక్షాస్మృతి 323, 342, 330 సెక్షన్ల క్రింద నమోదు జేసుకున్నారు.

తాము మాజిస్ట్రేట్ ముందు దాఖలుచేసిన ఫిర్యాదులో న్యాయవాది శ్రీ కోటేశ్వరరావు, పోలీసు అధికారి శ్రీ సుకుమార్ తనను కర్రలతో కొట్టారని, అక్రమంగా నిర్బంధంలో పెట్టారని ఆరోపించారు.

శ్రీ కోటేశ్వరరావు నేటి ఉదయం ఆర్. టి. సి. బస్ డిపోవద్ద ఒక మహిళా పికెటర్‌ను పోలీసులు కొడుతూ వుండగా వారించినప్పుడు యీ "దవుర్జన్యం" జరిగిందని ఆట తరువాత 11—30 గంటలకు తనను నిర్బంధం నుంచి విడుదల చేసే ముందు తాను ఉద్యమాన్ని ఉధృతం చేయటానికే యిక్కడకు హైదరాబాద్ నుంచి వచ్చినట్టుగా బలవంతంగా తనచేత వాంగ్మూలం రాయించి తీసుకున్నారని శ్రీ కోటేశ్వరరావు పై ఫిర్యాదులో పేర్కొన్నారు.

బాయన అప్పారావు అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 20: పట్టణ ఉద్యమం నాయకులు శ్రీ బాయన అప్పారావును నేడు పోలీసులు ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టుచేసి ముషీరాబాద్ జైలుకు పంపించారు.

అస్తమయం

కీ॥ శే॥ మిరియాల రాఘవయ్య (ఏజెంటు, ఆంధ్రాబ్యాంకు) గారి కుమారుడు

హరినాథ బాబూరావు
B. C.

ప్రొప్రయిటరు:
అశోక మెడికల్ అండ్ జనరల్ స్టోర్సు,
పార్టనరు: శ్రీదుర్గా మహాల్, పటమటలంక

10—2—1973 వ తేదీ శనివారం స్వర్గస్థులైరి.
పెద కర్మ: 24 2—1973 వ తేదీ శనివారం, పటమటలంకలోని మా స్వగృహమందు జరుగును. తప్పక పెక్కుమంది లేనందున బంధు మిత్రులకు యిందు మూలాన తెలియజేయు వైనది.

తల్లి: మిరియాల నాగరత్నమ్మ.
భార్య: శ్రీమతి
కుమారులు: బాలసుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, కిషోర్ రైలు: వాణి

ఆంధ్రుల పోరాటం దేశంలో ఇతరులకు 'కాంతికిరణం'

గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫోరమ్ సభలో శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఉద్ఘాటన

విజయవాడ, ఫిబ్రవరి 20 : ఆంధ్ర దేశంలో ఉద్యమాన్ని ప్రపంచ చరిత్రలో లెనిన్ దేశ పోరాటంతో తప్ప మరి దేనితో పోల్చలేము. శ్రీమతి ఇందిరాగాంధి యూ ఉద్యమాలు పట్టు అనుసరిస్తున్న వైఖరిని యాబ్యాబ్లాన్ క్రూర పైశాచిక దమననీతితో తప్ప మరి దేనితోను పోల్చ లేము అని ఆంధ్రులకు సోషలిస్టు పార్టీ నెయిర్మన్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న సాయంకాలం ఇక్కడ "గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫోరం"లో పేరాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధిని పాతికేళ్ల స్వతంత్ర భారత దేశంలో కాంగ్రెసు పరి పాలకులు యీ సోషలిస్టు పార్టీ నాయకుడు మరింత గంభీరమైన తమ ప్రసంగంలో నిశితంగా దుయ్యబట్టారు. ఒక్క లాల్ బహదూర్ శాస్త్రి పరిపాలనలో గల ఒకటిన్నర సంవత్సరాలను తప్ప తతిమ్మా కాంగ్రెసు పాలన యీపాటికి ప్రజలను మరింత అదోగతి పాలు చేసిందే తప్ప వేరేమీ కాదని అనేక కారణాలు చూపి శ్రీ ఫెర్నాండెజ్ ఖండించారు.

"ఆంధ్రులు నేడు న్యాయం కోసం ధర్మం కోసం చేస్తున్న పోరాటం దేశంలో తతిమ్మా ప్రాంతాలవారికి ఒక ఆశాకిరణంగా పొడసూపుతున్నది" అంటూ, నేడు చరిత్ర అక్కడ పార్లమెంటులో కాదు ప్రాయబడు తున్నది యిక్కడ యీ రక్తసిక్త ఆంధ్ర దేశపు నడి బజార్లలో, యీ విజయవాడ వౌకుల్లోనని" ఆవేశంగా ఉద్ఘాటించారు. పార్లమెంటు వ్యవస్థ, ఈ రాజ్యాంగ రచన కూడా కేవలం అది రాసిన కాగితం ముక్క విలువ కూడా చేయవు అని ఆయన కొట్టి పారేశారు.

ఒక్క స్త్రీమూర్తి అహంకారం కోసం ప్రతిష్ఠ కోసం, పంతం కోసం వంశపారంపర్యపు పోక్కు కోసం ముక్కోటి ఆంధ్రుల కోరికలు నేలపాలు కావాలా? అంటూ శ్రీమతి ఇందిరాగాంధిని పదేపదే ఆయన ప్రశ్నించి మిన్నుముట్టే కరతాళధ్వనులమధ్య తూర్పారు బట్టారు.

ఆంధ్రులపై శ్రీమతి గాంధి భయోత్పాతాన్ని కల్పించే హింసా కాండ మరి దమన నీతి అవలంభిస్తున్నది. దీన్ని అంతం చేయాలి అంటే ఏభధుల్లో మీరే పూనుకోవాలి. సమ్మెలు సత్యాగ్రహాలు హర్తాళ్లు యివే మార్గాలు అన్నారు.

ఆంధ్ర నాయకులను కేవలం మట్టి బొమ్మలు, గడ్డివాళకలుగా శ్రీమతి గాంధి చూస్తున్నదని ఆయన హెచ్చరిస్తూ యిక్కడి వ్యవహారాలకు వీరి అసమర్థత కూడా కారణమని వివరించారు.

పే కమిషన్ విషయం పేర్కొని యిది యీ నెలాఖరున బడ్జెట్ ద్వారా వెలువడే వ్యవహారం కాదు అని. బడ్జెట్ తరువాత 400 కోట్ల రూపాయల మేరకు అదనపు పన్నులు కావాలా? జీతం పెరుగుదలలో కోత కావాలా? అంటూ శ్రీమతి గాంధి "మదత" పేరి పెడతారని శ్రీ ఫెర్నాండెస్ వ్యాఖ్యానించారు.

ఈ సమావేశానికి దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీ ఏ. వి. కె. చైతన్య అధ్యక్షత వహించగా, పోరమ్ కన్వీనర్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు శీతల సింగ్‌లక్కర్, రావెల సోమయ్య, తూమాటి బాలకోటేశ్వరరావు, పట్టణ కార్యాచరణ సమితి నాయకులు కేంద్ర కార్యాచరణ సమితి నాయకులు కూడా హాజరైనారు.

విజయవాడలో ఈ నెల 19వ తేదీ సాయంకాలం జరిగిన బహిరంగసభలో స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ పీలూమోడి, సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఉపన్యసించారు.

వాజ్‌పాయీ అరెస్ట్: 1 రోజు జైలుశిక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: పార్లమెంటు భవనం పరిసరాలలో విధించిన 144వ సెక్షన్ ఉల్లంఘించి పార్లమెంటు సభ్యుడు, జనసంఘ నాయకుడు శ్రీ వాజపాయి, తమ పార్టీ కార్యకర్తలు మరో 75 మందితో అరెస్టు అయ్యారు.

కేంద్ర ఉద్యోగుల దేశవ్యాప్త సంఘం నివేదికను ప్రకటించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఈ నిషేధపుటుత్తర్వులను ధిక్కరించారు.

అనంతరం వారికి జుడిషియల్ మేజిస్ట్రేట్ 24 గంటల కారాగారవాస శిక్షను విధించారు.

ఆంధ్రుల కోర్కెలను ఒప్పుకొంటేనే కేంద్రంతో చర్చలు జరపాలి

విజయవాడ బహిరంగసభలో పీలూమోడీ, ఫెర్నాండెజ్‌ల ప్రకటన : ఢిల్లీ రాయబారాలను నమ్మవద్దని హెచ్చరిక: ప్రత్యేకరాష్ట్రం కోర్కెకుమద్దతు

విజయవాడ, ఫిబ్రవరి 20 : ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆంధ్రుల కోర్కె న్యాయమయింది. ఈ కోర్కె సాధనకు ఉద్యమాన్ని మరింత కృతనిశ్చయంతో కొనసాగించాలి ప్రత్యేక రాష్ట్రం వచ్చి తీరుతుంది. అయితే ఢిల్లీకి రాయబారాలు వెళ్లాలనుకొనేవారిని నమ్మి మోసపోవద్దు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ప్రధాని సమ్మతించినప్పుడే ఆమెతో చర్చలుజరిగేటట్లు చూడాలి" అని అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పీలూమోడి, సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న రాత్రి ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉద్ఘాటించారు. పి. డబ్ల్యు. డి. మైదానంలో జరిగిన ఈ సభకు వేల సంఖ్యలో ఆబాలగోపాలం హాజరయి ఈ ఇద్దరు అఖిల భారత నాయకుల ప్రసంగాలను తదేకశ్రద్ధతో విన్నారు.

సభకు కొద్దిసేపు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ తెన్నేటి విశ్వనాథం, మరి కొంతసేపు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు. పట్టణ కార్యాచరణ సమితి ఆధ్వర్యాన ఈ సభ ఏర్పాటయింది. కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ వై. రాజగోపాలరావు తొలుత స్వాగతం చెప్పారు.

తొలుత స్వతంత్ర పార్టీ కోశాధికారి శ్రీ మనుభాయ్ అమర్చేమాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు తప్పదని, కాలాతీతం అవడానికి వీలులేదని స్పష్టం చేశారు. ఆంధ్ర ఎం. పి.లు ఢిల్లీలో వుండి ఆంధ్ర ప్రజల ఆశయాలను అర్థం చేసుకోలేక పోతున్నారని, ప్రతిపక్షంలో కూర్చోవాలా, ప్రభుత్వపక్షంలో కూర్చోవాలా అనే విషయాన్ని కొందరు కాంగ్రెస్ ఎం. పి. లు తేల్చుకోలేకపోతున్నారని, వారిని ప్రజలే సరిదిద్దాలని ఆయన చెప్పారు. ఆంధ్ర ప్రజల సహనం, దీక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సిద్ధింపజేస్తాయన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకులు కుమారి మణి మాట్లాడుతూ ప్రజలను గుర్తించలేని ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించనవసరం లేదన్నారు. ఎన్నో వర్షాలుగా విడిపోయిన కమ్యూనిస్టులకు సమైక్యాన్ని బోధించే పాత్రక్కడిది అని ఆమె ప్రశ్నించారు. కుమారి మణి ప్రసంగం చేసినంతసేపూ సభికులు కరతాళధ్వనులు చేస్తూనే వున్నారు.

శ్రీ పీలూమోడి ప్రసంగిస్తూ ఇలా అన్నారు : కొన్నికోట్ల మంది ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతున్నారు కాని దురదృష్ట వశాత్తు ఆ సమస్య నిర్ణయం ఒక్క వ్యక్తి పైన ఆధారపడివున్నది. ఈనాడు దేశంలో ప్రజాస్వామ్యం ఇలా వున్నది. దీనిని గురించి మనం గట్టిగా ఆలోచించాలి. మీరు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులలో సగంమంది హైదరాబాద్‌లో వున్నారు. మిగతావారు ఢిల్లీలో వున్నారు. మనిన కోర్కెలకోసం పోరాడుతూ వుంటే సి. ఆర్. పి, గుళ రూపంలోను, దమన చర్య రూపంలోను ఆమెలోని ఉత్కృష్టభావాలు ఈ విజయవాడ తదితర ఆంధ్ర పట్టణాలలో బయల్పడుతున్నాయి. యూహ్యాఖాన్ బంగ్లాదేశ్‌లోను, బ్రిటిష్‌వారు భారత్‌లోను పతన మయ్యారు. ఇందిరాగాంధి ఈ విషయాన్ని గమనిస్తే మంచిది. బ్రిటిష్ పాలనలో జిల్లా కలెక్టర్‌గా వుండి స్వాతంత్ర్యయోధులను కాల్చివేయడానికి ఉత్తర్వు లిచ్చిన శ్రీ హెచ్. సి. సరీన్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కలపోదారు. ఈ నాడు ప్రధాని ఇందిరాగాంధికి ఆంధ్ర ప్రజలను ఎట్లా కాల్చివేయాలి అనే విషయంపై సలహా ఇస్తున్నారు. ప్రతిపక్షాల వారు దేశద్రోహులని ప్రధాని అంటున్నారు. ప్రజలకోసం, న్యాయంకోసం పోరాడే మేము దేశద్రోహులమా ? అని అడుగుతున్నాము. మీ నాయకుల ఆలోచన ఏ విధంగా వున్నదో తెలియదు. కాని వందలాది మంది జైళ్లలో మగ్గుతూవుంటే, సి. ఆర్. పి. వాళ్లు ఇళ్లలో చొరబడి స్త్రీలను పిల్లలనుసాదుతూ వుంటే ఆంధ్రుడని చెప్పుకొనే ఎవరికి అయినా ఏ మొహం పెట్టుకొని ఢిల్లీకి చర్చలకోసం వెళ్లగలడు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోర్కెకు కేంద్రం సమ్మతించేవరకు చర్చలు జరిపే వీలులేదు. మీరు ఇందుకు అంగీకరిస్తారను కొంటాను. జనసంఘం అంగీకరిస్తాం అని కేకలు. జైళ్లలో వున్నవారు విడుదలయ్యే వరకు, సి. ఆర్. పి., సైన్యం ఉపసంహరించబడేంతవరకు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం నిర్ణయానికి ప్రధాని ఒప్పుకొనేంతవరకు ప్రధానితో ఎవరూ కూడా చర్చలు జరపకూడదు. ఇది మీకు సమ్మతమా? సమ్మతమే అని కేకలు. ఇలాకాక సంప్రతింపులు సాగించిన వారు పవిత్ర ఆంధ్ర దేశానికి తిరిగిరాలేరని వారికి మీరు స్పష్టం చేయండి. ఆంధ్ర పార్లమెంటు సభ్యులందరూ పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చేటట్లు చేయండి. ఇది జరగకపోతే పోరాటాన్ని పార్లమెంటులో కాదు. విజయవాడ మొదలైన పట్టణాలలో సాగించండి. చరిత్ర ఏభధుల్లోనే సృష్టించబడింది. ప్రధాని అన్నట్లు పార్లమెంటులో కాదు. మీ రక్తంతో, మీ స్వేదంతో ఆంధ్రదేశం తప్పక వస్తుంది. పార్లమెంటు తరువాత దానికి ఆమోద ముద్ర వేయడం ఖాయం. ఆంధ్రుల న్యాయమయిన కోర్కెలను బలపరచవలసిందిగా జాతీయ పార్టీలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మా పార్టీ కూడా దేశ వ్యాప్తంగా ఇందుకోసం ఉద్యమం జరుపుతుంది. ఆంధ్రులపోరాటం జాతీయ పోరాటం. కమ్యూనిస్టులు పిడివాదాలను వదులుకోవాలి."

శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ, ఆంధ్రలో దుర్జన్యాలు జరిగినట్లు రాష్ట్రపతి భావిస్తే సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత దర్యాప్తు జరిపించాలని కోరారు. కారంచేడు సభ నిర్ణయాలను ఆయన వివరించారు. డాక్టర్ టి.వి. ఎస్. చలపతిరావు ఇది సామాన్య ప్రజల ఉద్యమం అని అన్నారు.

నెల్లూరులో 69 మంది అరెస్టు

వారంరోజుల శిక్షలు

నెల్లూరు, ఫిబ్రవరి 20 : నెల్లూరులో నిన్న ప్రశాంతంగా బంద్ జరిగింది. పోస్టాఫీసు మూసివేశారు. టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ కూడా కొంతసేపు మూసివేశారు. 270 బస్‌లు నిలిపివేశారు.

శ్రీ దువ్వూరు శిష్యయ్య కన్వీనర్, టపుస్ కమిటి, ఆంధ్ర సంఘర్ష సమితి అధ్యక్షత్యమున నెల్లూరు కలెక్టరు ఆఫీస్ ముందు పికెటింగ్ చేశారు. ఈ సందర్భంగా 57 మందిని అరెస్టు చేశారు.

వీరిలో 9 మంది స్త్రీలు ఉన్నారు. ఇరువురు ముస్లిం స్త్రీలు ఉన్నారు.

నేతాజీ యువజన విద్యార్థి పరిషత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ దువ్వూరి రాధాకృష్ణారెడ్డి అధ్యక్షత్యమున 12 మంది కలెక్టరు ఆఫీసుముందు పికెటింగ్‌చేసి, అరెస్టు కాబడ్డారు. వీరందరికీ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా స్త్రీలకు 3 రోజులు, పురుషులకు 7 రోజులు శిక్ష విధించారు.

స్త్రీలకు శ్రీమతి ఎం. ఫతిమాబేగం నాయకత్వం వహించారు. (స్వ.వి.)

ఉద్యమంపట్ల ఉత్తరాదివారి వైఖరి

ఆది ఆంధ్ర సేన విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 20 : ఆది ఆంధ్ర సేన కార్యవర్గ సమావేశం శ్రీ టి. అమృతరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ డి. కొల్లు నాంచారయ్య ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరకు సాగుతున్న ఉద్యమాన్ని సమీక్షించారు.

ఇకనుండట దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారే ప్రధాన మంత్రిగా ఉండాలని తీర్మానించారు. ఈ ప్రతిపాదన అమలుకు అందోళన జరుపాలన్నారు. హిందీని ఆంధ్రులు పూర్తిగా నిషేధించాలని, హిందీలోనిఅన్ని సైనుబోర్డులను రైల్వేస్టేషనులలోనున్న హిందీబోర్డులను తుడివివేయాలని తీర్మానించారు.

మార్చి మొదటి తేదీనాటికి ప్రధాని ప్రత్యేక రాష్ట్రం ప్రకటించాలని అలా కాకపోతే సైకార్యక్రమం అమలు జరుపాలని కోరారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత ఉత్తర భారతంలోవలె దక్షిణ భారతంలో కొత్త రాష్ట్రాలు ఏర్పాటు కాలేదని ఉత్తర భారతంవలె దక్షిణ భారతం అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు.

ప్రధాని ఆంధ్రుల కోర్కెను సి. ఆర్. పి. బలంతో అణచడానికి ప్రయత్నించినపుడు ఉత్తర భారతం ప్రజలుగాని, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు ఖండించలేదన్నారు. అందువల్ల ఉత్తరాదివారు ఆంధ్ర ప్రాంతంలో ఉండే అర్థత కోల్పోయారన్నారు.

పెట్రోలు—డీసెల్ ఆయిల్ బ్లాక్ ధరకు అమ్మకుండా చూడాలన్నారు.

—— :o: ——

రక్తాక్షరాలతో రాష్ట్రపతికి లేఖ

విజయవాడ, ఫిబ్రవరి 20 : నేతాజీ ఫ్రండ్స్ సొసైటీ కార్యదర్శి శ్రీ పి. రవిచందర్ తన రక్తంతో రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి ఒక లేఖ పంపారు. "ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్రంలో పర్యటించి ప్రజాభిప్రాయం తెలుసుకొని వెంటనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేసి ప్రజా హృదయాలలో మీస్థానాన్ని తిరిగి సంపాదించుకోవాలని" ఆ లేఖలో శ్రీ రవిచందర్ రాష్ట్రపతిని కోరారు.

కాకినాడలో ఈ నెల 14వ తేదీన పొట్టి శ్రీరాములు నిరాహారదీక్షా శిబిరములో పంజాబీలు నిరాహారదీక్ష చేసినప్పటి చిత్రం.

రాష్ట్ర విభజన తప్పని పరిస్థితి : ఎ. కె. గోపాలన్ అభిప్రాయం

మద్రాసు, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ విభజన మినహా మరొక పరిష్కారం సాధ్యం కాని పరిస్థితి ఏర్పడినట్లు కనిపిస్తున్నదని మార్క్సిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

అయితే రాష్ట్ర విభజనకు తమ పార్టీ వ్యతిరేకమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగితే, యితర రాష్ట్రాలనుంచి కూడా యిలాంటి కోర్కెలే ఉత్పన్నమవుతాయని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్రనుంచి విడిపోవాలని విదర్భ కోరగలదని ఉత్తరప్రదేశ్ మూడురాష్ట్రాలుగా చీల్చబడవచ్చునని, కేరళ కూడా మలబార్, కొచ్చిన్, తిరువాన్కూర్‌గా విభజించాలని కోరినా తాము ఆశ్చర్యపోమని చెబుతూ, అప్పుడు భారత్ ఏమవుతుంది? అని ఆయన ప్రశ్నించారు.

—— :o: ——

రైల్వే సర్వీస్ కమీషన్ మద్రాసు

మద్రాసు, ఫిబ్రవరి 20: ఎంప్లాయ్‌మెంటు నోటీసు నెం. 1/72—73 మరియు 3/72—73 ల ద్వారా దక్షిణరైల్వేలో ఈ క్రింద తెలిపిన కేటగిరీ ఉద్యోగములకు గాను ఈ కమీషను నిర్వహించిన పరీక్ష/ఇంటర్వ్యూలలో విజయము పొందిన అభ్యర్థుల రోల్ నెంబర్లు ఈ దిగున యివ్వబడినవి.

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు నెం. 1/72—73

I కేటగిరి నెం: 3: అప్రెంటిస్ డిజైన్ అసిస్టెంటు / సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్. 13, 7

II కేటగిరి నెం. 13: ఫార్మసిస్ట్ గ్రేడు ది 23, 22, 13, 24, 16, 20, 26, 27, 6, 10.

III కేటగిరినెం. 15 ఫామిలీప్లానింగ్‌ఫీల్డు వర్కరు (స్త్రీ) 8, 7, 5, 1.

IV కేటగిరి నెం. 16: బ్రెయిలీ ఛార్జిమన్ గ్రేడు సి. (ఎస్&టి): 394, 674, 424, 384, 396, 499, 434, 414, 344, 151, 129, 523, 242, 245, 6, 555.

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు నెం. 3/72—73

V కేటగిరి నెం. 40 మలేరియా లేబొరేటరి అసిస్టెంట్: 7.

శాసనసభ రద్దుకు తెన్నేటి సూచనపై

సి.వి.కె.రావు విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : ఆంధ్ర ప్రదేశ్ శాసన సభను రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం చేసిన సూచనను ఖండిస్తూ శాసన సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు నిన్న ఇక్కడ ఒక ప్రకటన చేశారు. ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్షులుగా శ్రీ విశ్వనాథం, విధానాలకు సంబంధించిన ఇట్టి ప్రకటనలు చేయరాదని శ్రీ రావు పేర్కొన్నారు. పైగా కేంద్ర కార్యాచరణ సమితి ఇట్టి ప్రతిపాదనలు చేయలేదని ఆయన అన్నారు.

మీడియా మిక్కిలి, ప్రత్యేక రాష్ట్రాన్ని కోరే శాసన సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయనక్కరలేదని, కేంద్ర కార్యాచరణ సమితి నిర్ణయించిందని శ్రీ రావు తెలియజేశారు. శ్రీ విశ్వనాథం ప్రకటన ప్రజలు పోరాటాన్ని కొనసాగించాలని శ్రీమతి గాంధి నిరంకుశ ప్రభుత్వానికి తోడ్పడుతుందని శ్రీ రావు హెచ్చరించారు. ప్రస్తుత శాసన సభలో ఉభయ ప్రాంతాలకు చెందిన 284 మంది సభ్యులలో 155 మంది సభ్యులు రాష్ట్ర విభజనకోరతున్న విషయం శ్రీ విశ్వనాథంగారికి తెలియదా? అని శ్రీ రావు ప్రశ్నించారు. కొత్తగా ఎన్నికలు జరపమని కోరడానికి బదులు, శాసన సభను సమావేశపరచమని శ్రీ విశ్వనాథం సూచించినట్లయితే రాష్ట్ర విభజనకు రాజ్యాంగ బద్ధంగా తీర్మానం చేయడానికి దోహదం జరుగుతుందని శ్రీ రావు వివరించారు.

—— :o: ——

పెట్రోలు కొరత

నెల్లూరు, ఫిబ్రవరి 20 — ఒకరిద్దరు విక్రేతలవద్ద మినహా పట్టణంలో మిగతా వారివద్ద పెట్రోలు లేదని, మద్రాసు మొదలైనవోట్లనుంచి పెట్రోల్ రీసుకునేందుకు ఎవరూ ధైర్యం చేయడంలేదని తెలుస్తున్నది. (స్వ.వి.)

కాంగ్రెసుకు తెలంగాణా ఫోరం రాజీనామా: చెన్నారెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20: ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు ప్రధానమంత్రి అంగీకరించని పక్షంలో తామూ, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు పోరం సభ్యులు, కాంగ్రెస్ పార్టీనుండి నిష్క్రమిస్తామని డాక్టర్ చెన్నారెడ్డి నిన్న రాత్రి యిక్కడ వక్కాణించారు.

తెలంగాణా బంద్ సందర్భంగా గన్‌పార్క్ వద్ద జరిగిన పెద్ద బహిరంగ సభలో డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు మార్గమే ప్రస్తుత సంక్షోభానికి పరిష్కార మార్గమని అన్నారు.

తెలంగాణా కాంగ్రెస్ పోరం భవిష్యత్ కార్యక్రమం రూపొందించడానికి ఈ నెల 25 వ తేదీన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ రెడ్డి వెల్లడించారు. మార్చి 1 వ తేదీనుండి తెలంగాణాప్రాంతంలోని శాసన సభ్యులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు, పంచాయితీ సమితుల అధ్యక్షులు సామూహిక సత్యాగ్రహం ఉద్యమం ప్రారంభించగలరని ఆయన వక్కాణించారు.

ప్రస్తుతం పేర్పాటు ఉద్యమానికి మద్దతు యిస్తున్న ఎన్. జి. ఓ. లకు ప్రత్యేక తెలంగాణా ఏర్పడినప్పుడు, వారి చిత్తశుద్ధికి తగినట్లు యింక్రిమెంట్లు యివ్వడం జరుగుతుందని డాక్టర్ రెడ్డి తెలిపారు.

సభకు నగర కాంగ్రెస్ పోరం అధ్యక్షుడు శ్రీ బి. రామదేవ్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ చెన్నారెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, ఒకే భాష మాట్లాడే వారంతా ఒకే రాష్ట్రంలో వుండాలనడంలో అర్థం లేదని అన్నారు. ఉభయ ప్రాంతాల ప్రజలు ఏకోన్ముఖంగా పేర్పాటు కోరుతున్నారని కావున సత్వరమే రాష్ట్ర విభజన అవసరమని ఆయన వక్కాణించారు.

రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు, యితరులు అధిక సంఖ్యలో రాష్ట్ర విభజన కోరుతున్న దృష్ట్యా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని మన్నించడం అవుతుందని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

గుంటూరు ముస్లింలు మొన్న పురవీధులగుండా ఊరేగింపు జరిపిన దృశ్యము.

ప్రకటన

జగన్నాథపురం కావరస్థులైన తమ్మా బత్తుల పల్లయ్యగారి కుమార్కు, వెంకటచలం వగైరాల నుండి, సదరు గ్రామము తాలూకు వారి పెంకుటిళ్లు, స్థలము వ. నేను క్రయముకు పైనలు చేసికొనివున్నాను. సదరు క్రయమును గురించి, ఎవరికి ఎట్టి ఆక్షేపణలున్నవూ, యీ ప్రకటన తేదీ లగాయతు వారంరోజులలోగా, నా యీ దిగువ అడ్రసుకు తెలియపర్చవలెను. ఆటుపై సదరు క్రయమును గురించి జరుపు ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవని ఎఱుందు మూలముగా తెలియచేయడమైనది. కోడూరి సుబ్బారావు, s/o రామన్న, జగన్నాథపురం, వయా. మాధవరం, (స.గో.) 17-2-73.

స్మృతి



కీ॥ శే॥ యస్. వి. సుబ్బారెడ్డి
ఇన్‌కంటాక్స్ ఆఫీసరు, కడప.
నిర్యాణం : 2—2—1972
స్మృతి జన్మదినం : 20—2—1973
ఇట్లు,
భార్య, బిడ్డలు, బంధుమిత్రులు.

శ్రీకృష్ణ సాంకేతిక స్టోర్ వారు తెలియచేయు
శ్రీ హరికోట ప్రొడక్షన్స్
ప్రకటన నెం: SHAR : R—10 తేదీ నిర్మాణం 2. 1973
దరఖాస్తుల జారీకి మరియు దరఖాస్తులను అందుకొనుటకు
కడపటి తేదీలు పొడిగింపు
దరఖాస్తు ఫారములు జారీ చేయబడుటకు ఆఖరు తేదీ : 9—3—1973.
పరిపూర్తిచేసిన దరఖాస్తులు అందుకొనబడుటకు ఆఖరు తేదీ : 20—3—1973.

విజయవాడ కృష్ణలంక ప్రాంతంలో

ఆర్. టి. సి. బస్సు దగ్ధం చేసే యత్నం

విజయవాడ, ఫిబ్రవరి 20: నేటి ఉదయం యిక్కడ కృష్ణలంక అనే పేటలో ఆర్. టి. సి. బస్‌కు ఆందోళనకారులుగా పేర్కొనబడుతున్న కొందరు నిప్పు పెట్టారు. అయితే డ్రైవర్ చాకచక్యంవల్ల పెద్ద నష్టమేమీ పొందకుండ ఆర్. టి. సి. బస్ తిరిగి విజయవాడ డిపో చేరింది.

ఈ సంఘటన పుదయం సదిముప్పై ప్రాంతంలో జరిగింది. గుడివాడకు విజయవాడనుంచి ముదునూరు మీదుగా వెళ్లవలసిన యీ బస్సును బస్ డిపోకు సమీపంలోనే ఒక వీధి అవతలగల బందరు రోడ్డు పైగల ఒక సినిమా థియేటర్ ప్రాంతంలో ఒక టాక్సీ అడుకాయించింది. ఈ టాక్సీలో వున్న పది మంది బస్‌ను ఆపి డ్రైవర్‌ను కృష్ణలంక మీదుగా పోనివ్వమని, అక్కడ పిక్నిక్‌కు పోతున్న కొంతమంది స్త్రీ ప్రయాణికులు నిరీక్షిస్తున్నారు గనుక వారిని కూడా తీసుకుని వెళ్లమని కోరారట.

ఒత్తిడికి లొంగిన డ్రైవర్ కృష్ణలంక మీదుగా బస్‌ను పోనివ్వగా అక్కడ కృష్ణలంక 'కట్ట' పైన వేచి వున్న మరికొందరు కూడ చేరి బస్సుపై పెట్రోలు పోసివిప్పు పెట్టారని చెప్పబడుతున్నది. ఈ లోగా యీ బస్‌లో విజయవాడనుంచి గుడివాడ వేపుకు వెళ్తున్న పది పన్నెండు మంది ప్రయాణికులు బందరు రోడ్డు మీదనే దిగి పోయారట. 'ఆందోళనకారులు' బస్‌కు గల ఆయిల్ టాంకర్ కాల్కును కూడా తొలగించి ఆయిల్ అంతా నేలగార్చేయాలనుకున్నారట. ఈ లోగా డ్రైవర్ తెగించి ఆయిల్ టాంకర్ కాల్కును బిగించి, బస్‌ను అమాంతం త్రిప్పుకుని జోరుగా డిపోవేపు పోనిచ్చాడని తెలిసింది. ఈ బస్ అందుకున్న వేగం ధర్మమా అని మంటలు చల్లారిపోయాయి. డ్రైవర్, బస్ రెండూ సురక్షితంగా చేరినట్లు అధికారికంగా తెలిసింది. ఆర్. టి. సి. అధికారులు, పోలీసుకు సిర్యాదు చేశారు. పోలీసు అధికారులు వచ్చి పరిస్థితులను చూసి దర్యాప్తు ప్రారంభించారు.

సమైక్య విడనాడి విధినిర్వహణ చేయండి

విద్యుత్‌బోర్డు కార్యదర్శి విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 20 :ఫిబ్రవరి 20 నాటికి సమ్మెను విడనాడి విధి నిర్వహణలో చేరవలసిందిగా జూనియర్ఇంజనీర్లకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు కార్యదర్శి శ్రీ కె. ఉమాపతి విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో చేరిన వారిపట్ల ఉదారంగా వ్యవహరించగలమన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విద్యుత్ సంబంధమైనతీవ్ర కొరత ఏర్పడిందన్నారు. అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీస్తున్నదన్నారు అందువల్ల ఉత్పత్తికి బాధ్యులయిన వారు, సంపిణి,నిర్వహణ ఇన్‌ఛార్జులు తమ తమ పదవులలో ఉండి ప్రజలకు శక్తినందించన లేకుండా సేవచేయడం ముఖ్యమని శ్రీ ఉమాపతిపేర్కొన్నారు.

జూనియర్ ఇంజనీరులు పనికి హాజరు కాకుండా సమ్మెలో ఉండడం వల్ల పరిస్థితి మరింత దినానపీల్లిందన్నారు. అందువల్ల వెన్వెంటనే సమ్మె విరమించవలసిందిగా జూనియర్ ఇంజనీర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ పారిజనకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. పరిణ్య గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌కి ఒక నివేదిక సమర్పిస్తూ ముక్రమ్‌జాహీ రోడు, మురళీధర బాగ్‌లో గుడిసెలవారిని పునరావాసం బోర్డు వారు గెంటివేయడాన్ని నిలుపు చేయించాలని విజ్ఞప్తి చేశారు. వారికి ప్రత్యామ్నాయమైన పోకర్యాలు చూపాలని కోరారు.



ఫిబ్రవరి 10వ తేదీన సామూహిక నిరాహారదీక్ష చేస్తున్న పెద్దవీధి జై ఆంధ్ర కార్యాచరణ సమితి. ఎడమనైపు ఫొటోలో జై ఆంధ్ర పతాకమును ఆవిష్కరిస్తున్న సమయంలో మాజీ కౌన్సిలర్ శ్రీ గొర్జి సింహాచలం, ఎం. ఎల్. ఏ. శ్రీ కటారి సత్యనారాయణరావు.

రాజ్యాంగానికి హిందీ అనువాదం

ఇంతవరకు రానందుకు లోక్‌సభలో ఆ గహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రాజ్యాంగం అమలులోకి వచ్చి 22 సంవత్సరాలు గడిచినా దానికి అధికారికమైన హిందీ అనువాదం వెలువడక పోవడం పట్ల ఈ వేళ లోక్‌సభలో ఆగ్రహం వ్యక్తమైంది:

న్యాయశాఖామంత్రి శ్రీ గోఖలే, సహాయ మంత్రి శ్రీ నితిరాజసింగ్‌చౌదరి ఇందుకు ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులను వివరించి సభ్యులను ఉపశమింపజేయడానికి ప్రయత్నించారు గాని, ప్రయోజనం లేక పోయింది.

ఈ విషయమై కూలంకషమైన చర్చ జరిపేందుకు విడిగా సమయం ప్రత్యేకించాలని అసలు ప్రశ్న అడిగిన శ్రీ శంకర్‌దయాల్ సింగ్, శ్రీ ఎ. పి. శర్మ సభాపతికి విజ్ఞప్తి చేశారు.

రాజ్యాంగానికిహిందీఅనువాదం తయారైందనీ, అధికారికమైన అనువాదాన్ని ప్రచురించడానికి పార్లమెంటు టక చట్టాన్ని చేయవలసి వున్నదనీ, ఈ విషయం పరిశీలనలో ఉన్నదనీ శ్రీ చౌదరి వివరించారు.

ఏలూరులో విద్యార్థినుల చర్య

పోలీసు సూపరింటెండెంట్ ఇంటిపై జై ఆంధ్ర పతాక

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 20: నిన్న ఉదయం ఇక్కడిమహిళా కళాశాలవిద్యార్థినులుసెంట్రల్ ఎక్సైజు, సహకార కేంద్రబ్యాంకు, సెంట్రల్ లైబ్రరీ ఆఫీస్ ల ముందు కుమారి బి. పార్వతి నాయకత్వాన పికెటింగ్ జరిపారు. పోలీసు సూపరింటెండెంట్ ఇంటిపై కూడా వారు జైఆంధ్ర పతాకమును ఎగురవేశారు.

జైజై ఆంధ్ర మహిళా సంఘ ఆధ్వర్యములో సుమారు 200 మంది మహిళలు టెలిఫోన్ ఎక్స్‌చేంజి, స్టేట్‌బ్యాంకు, పోస్టల్ సూపరింటెండెంట్ ఆఫీసు, టెలిగ్రాఫ్ ఆఫీసుల ముందు పికెటింగ్ చేసి, వాటిని మూసి వేయించారు. వారు 1, 2 టవున్ పోలీస్ స్టేషన్‌ల వద్ద కూడ పికెటింగ్ చేసి, జైఆంధ్ర పతాకాలను ఎగురవేశారు.

ఏలూరు, ముందూరు, సత్రంపాడు, అవరస్పాడు గ్రామాల మహిళలు ఈ పికెటింగ్‌లో పాల్గొన్నారు.

ముందూరులో మొన్న పోలీసులు 14గురు మహిళలను అరెస్టు చేశారు.

జంగారెడ్డిగూడెం వైపు వెడుతున్న పి. ఆర్. పి. వాహనాలను అటకాయించినందుకు ఆరుగురు బాలికలను, అరుగురు బాలురను అరెస్టు చేశారు.

ఢిల్లీ సంప్రతింపులు సమంజసం కాదు

డిటెన్యూ నాయకుల వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 20 : సి. ఆర్. పి సైన్యాల ఉపసంహరణ, డిటెన్యూల విడుదల, కేసుల ఉపసంహరణ, ఉద్యోగుల నాయకుల సస్పెన్షను ఉత్తర్వుల రద్దు కాల్పులపైన్యాయ విచారణ మరణించిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి నష్ట పరిహారం యివ్వడం పూర్తిప్రాయంగా రాష్ట్ర విభజనకు కేంద్రం అంగీకరించడం జరుగనిదే చర్చలుజరుగరాదని ప్రకటిస్తున్నారు.

ముగ్గురు మాజీ మంత్రులు ఢిల్లీ వెళి సంప్రదింపులు జరుపడాన్ని శ్రీయుతులు ధనెంకుల నరసింహం, కె. హరిబాబు, తుమ్మలచౌదరి వై. లక్ష్మీప్రసాద్, ఎస్. వీరాచారి, కాకాని పూర్ణచంద్రరావు టి.వి. సాంబశివరావు ,పసమా పూర్ణచంద్రరావు ఎం. వెంకయ్యనాయుడు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ ధనెంకుల నరసింహం యిటీవలనే ముషిరాబాద్ జైలు నుంచి విడుదలయివచ్చారు. డిటెన్యూలుగా ఉన్న మిగతావారు సంతకాలు చేసిన ఆ ప్రకటనను శ్రీ నరసింహం హర్షగతం చేశారు.

ఈ ముగ్గురు మాజీ మంత్రులను ఉద్యమానికి దూరంగా ఉంచాలన్నారు.

ఎట్టి రైలుబండ్ల రాకపోకలను సాగనీయరాదనీ, నష్టాల నిరాకరణను, పట్టుదలతో సాగించాలని, ఆర్. టి. సి. బస్సులను ఒకవారం నడుపనిచ్చి మరొకవారం నిలుపుజరుప చేయాలని వీరు కోరుతున్నారు.

ఉద్యమాన్ని బలపరిచే ఏ సంస్థ సహకారమైనా తీసుకోవచ్చునన్నారు. ఆంధ్ర ఉద్యమానికి డి. ఎం. కె. పొత్తు ఉండరాదనడం మంజసంగా లేదన్నారు. పై సూచనలను కేంద్ర కార్యాచరణ సంఘం పరిశీలించి ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నారు.

కర్నూలులో బంద్ : 25మంది ఆంధ్రసేన సభ్యుల నిర్బంధం

కర్నూలు, ఫిబ్రవరి 20 : ఉద్యమంపేరిట అరాచకంగా వ్యవహరించవద్దనీ, ఆందోళన ప్రశాంతంగా జరుపవలసిందనీ, మొన్నరాత్రి తాడిపత్రి వెడుతూ, మాజీమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఎస్. జి. వో. లకుఆందోళనకారులకు సలహా నిచ్చారనితెలుస్తున్నది.

ఆంధ్ర సంయుక్త కార్యాచరణ సమితి పిలుపునుసరించి కర్నూలులో నిన్న బంద్ జరిపారు. సినిమాలతో సహా అన్ని వ్యాపార సంస్థలూ, దుకాణాలు, మూసివేయబడినవి. భోజన హోటళ్లను మాత్రం తెరచి ఉంచటం జరిగింది.

తరువాత పట్టణ ప్రధాన వీధులలో ఒక ముస్లిం సంస్థ పట్టణ కార్యాచరణ సంఘం పిలుపు ననుసరించి, పెద్ద వూరేగింపు నిర్వహించింది. శ్రీ కె. అబ్దుల్ సలామ్‌ఖాన్‌నాయకత్వం వహించి వూరేగింపు నిర్వహించారు.

14మంది నిర్బంధం

అల్లరి కలుగజేస్తూ, హెడ్ పోస్టాఫీసుపై పేర్లు వ్రాయబడిన బోర్డులనులాగి పారవేసినందుకు, నిన్న ఉదయం ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనరు శ్రీ కాశీ విశ్వనాథం సహా 14మందిని పోలీసు నిర్బంధంలోకి తీసుకున్నారు.

అంతకు ముందు, ఆంధ్రసేన తదితర ఆంధ్ర ఆందోళనకారులు దుకాణాలను మూయించుటకు ప్రయత్నిస్తూ పికెటింగ్ సాగిస్తూ ఉండగా, పోలీసులు వచ్చి స్వల్పంగా లాఠీచార్జీ చేసి వారిని చెల్లా చెదురు చేశారు.

సుమారు 25 మంది ఆంధ్రసేన సభ్యులను నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఆదోని, నంద్యాల ఆళ్లగడ్డ, దోన్, నందికొట్కూరు, కోయిలకుంట్లలో కూడాబంద్ జరిగింది.

ఆందోళనకారుల నిర్బంధం

కర్నూలు, ఫిబ్రవరి 20 : మొన్న రాత్రి హైదరాబాద్ వెడుతున్న ధాన్యం లారీలను వెళ్లనివ్వకుండా తుంగభద్ర వంతెన దగ్గర ఆటంకపరిచినందుకు తాలూకా పోలీసు ఇన స్పెక్టర్ శ్రీ పి. తిరుపతిరావు 33 మంది ఆంధ్ర ఆందోళనకారులను నిర్బంధంలోనికి తీసుకున్నారు. స్వ. వి

వివాహం

హైదరాబాదు, ఫిబ్రవరి 20 : ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ నాకల నరోత్తమరెడ్డి కుమారుడు చి.రాజేంద్రకు జనగాం తాలూకా చిన్నమడూరు వాస్తవ్యులు శ్రీ వి. రంగారెడ్డి కుమార్తె చి. సౌ. శ్రీ వసంత ఇచ్చి ఈ నెల 15వ పిండరాబాద్ లేడీబార్డన్ క్లబ్బులో వైభవంగా వివాహం జరిపారు. ఉదయం జరిగిన వివాహానికి, సాయంత్రం జరిపిన సత్కార విందుకు పలువురు ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

కిరసనాయిల్ లారీ స్వాధీనం

ఇక్కడ తాసిల్దార్ శ్రీ కోకా రామారావు, అసిస్టెంట్ గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్ శ్రీ భూమూర్తి ఒక కిరసనాయిల్ లారీని, క్రూడ్ ఆయిల్ లారీని స్వాధీనం చేసుకొని వాటిని కంట్రోల్ ధరకు అమ్మించారు.

ఊరేగింపులు

ఇక్కడి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ముస్లింలు మొన్న వేరు వేరుగా వూరేగింపులు జరిపారు. ఒక్కొక్క వూరేగింపులో బదు వేలమందికి పైగా పాల్గొన్నారు.

ఎన్. జి. ఒ. లకు బుణంగా రు. 20 వేలు ఇచ్చి సందుకు స్థానిక టౌన్ బ్యాంకు వ్యాపారస్తులకు జిల్లా వాణిజ్య పారిశ్రామిక వేత్తల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ నారెళ్ల రాజా కృతజ్ఞత తెలియజేశారు.

భారత్ సన్నిహిత సహకారం కోసం అమెరికా ఆకాంక్ష

కొత్త రాయబారి మోయ్‌నిహాన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : "ఒక తరం శాంతిని" సాధించేందుకు భారతదేశం సన్నిహిత సహకారాన్ని తమ దేశం కోరుతున్నదని భారతదేశంలో అమెరికా రాయబారిగానియుక్తులైన శ్రీ డానియల్ పి.మోయ్‌నిహాన్ తెల్పారు. ఆయన ఈ ఉదయం ఇక్కడకు వచ్చారు.

ప్రపంచ వ్యవహారాలపై, అమెరికా, భారతదేశాల అభిప్రాయాలలో పైవిధ్యాన్ని మనస్సులో ఉంచుకుని ఇది స్వేచ్ఛా యుతమైన సమాజాల ప్రధాన లక్షణమని ఆయన అన్నారు. "పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను శక్తివంతంగా వ్యక్తం చేయడం మన రాజకీయ జీవిత విధానం. ఇది మరొక విధంగా ఉండాలని మనం వాంఛించడం లేదు. ఈ పద్ధతి అన్నా, దీనివల్ల కలిగే ఫలితమన్నా మనకుభరోసం లేదు" అని కూడా ఆయన ముందుగా తయారు చేసుకున్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రకటనను ఆయన విమానాశ్రయంలో విడుదల చేశారు.

ఆరు మాసాల క్రితం రాజీనామా చేసిన శ్రీ కెన్నెత్ బి. కీటింగ్ స్థానే శ్రీ మోయ్‌నిహాన్ భారతదేశంలో అమెరికా రాయబారిగా నియుక్తులయ్యారు. విమానాశ్రయంలో ఆయనకు దౌత్య మర్యాదల ప్రధానాధికారి శ్రీ మహబూబ్ అహ్మద్, విదేశీ వ్యవహారాలశాఖలోని అమెరికన్ విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీ జె. ఎస్. టేనా, అమెరికా దౌత్య వ్యవహర్త శ్రీ గాలన్ ఎల్. స్టాన్, అమెరికా రాయబారి కార్యాలయంలోని ఇతర అధికారులుస్వాగతం చెప్పారు.

భారతదేశంలో అమెరికాకు ప్రాతినిధ్యం వహించే గౌరవాన్ని "పూర్తిగా గ్రహించి" తాను ఢిల్లీకి వచ్చానని శ్రీ మోయ్ నిహాన్ తెల్పారు.

కరీంనగర్ జిల్లాలో దుర్భిక్షం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 20 :కరీంనగర్ జిల్లాలో దుర్భిక్షంవల్ల పరిస్థితి అతి క్లిష్టంగా ఉన్నందువల్ల, ఆహార ధాన్యాలకు కిరోసిన్‌కు కొరత ఏర్పడి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ముఖ్యంగా రామగుండం, గోదావరి ఖని ప్రాంతాలలో ఉన్న కార్మికులకు తగినన్నిఆహార ధాన్యాలు అవసర వస్తువులు తక్కువ ధర దుకాణాల ద్వారా సరఫరా చేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. తులసీరాం నేడొక ప్రకటనలో తెలియ చేశారు.

పార్లమెంటులో సూటిగా కూడా పట్టుదల

పత్యేక ఆంధ్ర సమస్యపై స్వతంత్ర పార్టీ

వైఖరి : శ్రీ పీలూమోడీ ఉద్ఘాటన

విజయవాడ, ఫిబ్రవరి 20 : "ఆంధ్ర విభజనకు స్వతంత్ర పార్టీ పార్లమెంటులోను వెలువలకూడా తమ శాయశక్తులా మద్దతు ఇస్తుందని" పార్టీ అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పీలూమోడీ నిన్న వివరించారు.

ఆంధ్రప్రజల కోరికను పరిశీలించి సమస్యను పరిష్కరించాలనేచిత్తశుద్ధియే భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీలో వుంటే ఆమె పదే పదే చెబుతున్న 'శాంతి'యుత వాతావరణం ఢిల్లీలో వున్నది. ఈపాటికే ఆమె అక్కడ అవసరమైన చర్చలు చర్యలు ప్రారంభించి వుండవలసింది" అని పార్లమెంటు సభ్యులు శ్రీ పిలూమోడీ నిన్నిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఈ ప్రజా ఉద్యమాన్ని కేవలం బడిపిల్లల సమ్మెగా పరిగణిస్తున్నట్లుంది పదే పదే శాంతి నెలకొంటేనే చర్చలనడం అర్థంలేని మాట అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల అభిమతాన్ని వినటం యిష్టం లేక ఆలస్యపేయ వలసి వస్తుందల్లా ఆమె ఈ ఇంద్రజాలమే ప్రయోగిస్తూ వుంటుందని కూడా శ్రీ మోడీ అన్నారు.

ఆయన ఇలా అన్నారు : "మొదటామె తాను విభజనకు వ్యతిరేకినికాను అంటేచాలు, తర్వాత ప్రజలామె కోరినట్లు శాంతపడలారు. అంతే గాదు 1969 తెలంగాణ ఉద్యమానంతరం ఇదివరకు వున్న ప్రశాంతతలో యీప్రజల కోరికలకు ఆమె చేసినదేమిటి ? ఈ రెండు ప్రాంతాల ప్రజల సుఖతకు ఆమె చేసిన దేమిటి ? వాస్తవానికి 1956 లోనే మా నాయకుడు సర్దార్ లచ్చన్న ఇది పొత్తు కుదిరే సమైక్యత కాదన్నారు. మేము అనగా మా పార్టీ 1969 లోనే విభజన మంచిదన్నారు. కాని మా మాట ఆమె పెడ చెవిని పెట్టింది." ఈ మాటపై "ఇప్పుడు మాత్రం ఆమె విభజోతున్నదా ?"అని ఒక విలేఖరి అనగా వినకపోతే ఆమె కేంద్రంలో వుండదు అని శ్రీ పిలూమోడీ జవాబు చెప్పారు.

జనవరి 27 న ముల్కీ బిల్లు ప్రవేశపెడితే చాలు ఆంధ్రలో రక్తపాతం అవుతుందని తాము చెప్పామని, ఆ మొండి మనిషి (శ్రీమతి గాంధి) మర్నాడే బిల్లు పెట్టారు అని శ్రీ మోడీ వివరించారు.

వీరు హింసను ఖండించలేదేమన్న ప్రధాని ప్రశ్నకు ఏమంటారనగా, హింస ఎవరు చేస్తున్నారు? శ్రీమతి గాంధి ప్రభుత్వం, ఆమె సి. ఆర్. పి. వారు, కమ్యూనిస్టులు వీరేకదా. వీరి హింసను మేము మొదటినుంచి ఖండిస్తున్నామని స్వతంత్ర పార్టీ అధినేత జవాబు చెప్పారు.

విభజనపై హోంమంత్రిగా వున్న నేనే ఆధ్యక్షం వహించటం ఎట్లా అనుకుంటే ఇవాళ మంత్రి వర్గంలో మార్పులు వచ్చి శ్రీ దీక్షిత్ హోంమంత్రి అయ్యారు కదా ! ఇంకా తాత్సారమెందుకు ? అంటూ ఆమె దేశ వ్యాప్తంగా దీని మూలంగా ఏవో గొలుసు పరిణామాలు వస్తాయన్న వాదాన్ని ఆయన ఖండించారు. ప్రతిపక్షాలు, సి. పి. ఐ. వారు, గొలుసు పరిణామాలు ఇవన్నీ ఆమె సమస్యను తప్పించే ముందు వస్తే 'సన్నాగాలు' మామూలు వదజాలం మాత్రం అన్నారాయన.

స్వతంత్ర పార్టీ ఆంధ్రలో వుద్యమానికి పైకం పంపుతున్న వదంతులను ఖండిస్తూ "దురదృష్టవశాత్తు స్వతంత్ర పార్టీకి ఆంధ్ర ఉద్యమంలో పెట్టడానికి పైసాలేదు. వుండాలని, అసలిదంత మాపెట్టుబడేనని గొప్పగా చెప్పాలని ఉంది. కాని ఆ అవకాశంలేదు. పైగా మా పార్టీకి ఈ దేశంలో నిధులు సమూలచేసే అవకాశం శ్రీమతి ఇందిరాగాంధిగారేనాడైనా యిస్తే కదా ?" అని నవ్వుతూ వ్యాఖ్యానించారు.

ఇక శ్రీమతి గాంధి రాజీనామావిషయంపై వ్యాఖ్యానిస్తూ, ఏదీ ఆమె రాజీనామా చేస్తానన్నదే కాని నాకు రాజీనామా పత్రాలు పంపనిదే ? అన్నారు. అదీగాక నెహ్రూ కుటుంబంలో అందరికి ఈ బెదరింపు మామూలేగా అన్నారు.

"బంగ్లాదేశ సమస్య మతం సమైక్యతకు చాలదని, ఆంధ్ర సమస్య భాష సమైక్యతకు మూలకందం కాదని రుజువు చేశాయి. ఇక ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలోనూ విభజనకు తగిన కారణాలున్నాయి. వీటిని త్రోక్కివేయాలనుకోటం అవివేకం. పోతే ఆంధ్రుల కాంగ్రెసు నాయకులంతా ఇందిరాగాంధి పెంపుడుకుక్క పిల్లల్లాంటివారు ఆమెచెప్పు చేతల్లో వుండేవారే. రాష్ట్రపతి మాట విని ప్రతిపక్షంలో కూర్చోడం మానేసినవారు అంటూ ఆయన విమర్శించారు (కేవలం) ఈ ఆంధ్ర కాంగ్రెసు నాయకులంతా "దీపపు స్తంభాల్లాంటివారు" అన్నారు.

ఈ సమావేశంలో మద్రాసునుంచి నిన్ననే వచ్చిన శ్రీ లచ్చన్న కూడా విలేఖరులతో మాట్లాడారు. తాము మద్రాసులో శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే మార్గాలపై చర్చించామని ఆయన చెప్పారు. శ్రీ బి. వి. నేడు గుంటూరు చేరుకుని బహశా రేపు ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి సమావేశం ఏర్పాటుచేసి చర్చించగలరని అనుకుంటున్నామన్నారు. మొత్తంమీద ఢిల్లీ వెళ్లి వచ్చిన ఆంధ్ర కాంగ్రెసు మాజీ మంత్రులు తాము శ్రీమతి గాంధీతో మాట్లాడినదంతా శ్రీ బి. వి. కి ఫోన్‌లో గాక స్వయంగా చెప్పాలనుకుంటున్నట్లున్నది అని శ్రీ లచ్చన్న ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. సర్దార్ లచ్చన్న ఆంధ్ర ఎం. పి. ల సమక్షంలో కూర్చునే విషయం వాయిదా వేసుకున్న విషయంపై కొంచం బాధతో స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పిలూమోడీ కూడా పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘంలో ప్రసంగం

శ్రీ పీలూమోడీ అటు తరువాత ప్రసంగిస్తూ ఆంధ్రుల న్యాయ సమ్మతమైన కోరికను సదు పార్టీ పార్లమెంటులోను వెలువల కూడా సమర్థించేటట్లుగా చేస్తుందని వివరించారు. ఆయన యుద్ధమైన పోరాటాన్ని కొనసాగించి ఆంధ్రులు అందరికీ ఆదర్శప్రాయులు కావాలని ఇంకా ఇంకా ఇంతటి మహోద్యమం ఎన్నడూ జరిగి అని శ్రీ పీలూమోడీ ఉద్ఘాటించారు. పాలకులకు పౌరులు, కార్మికులు కూడా నేడు ఉద్యమంలో పాలుపైనారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి.ఏ.శాస్త్రి అధ్యక్షత వహించారు. న్యాయవాదుల ఏక్షన్ కమిటీ కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీ మోహన్ స్వాగతం పలికారు. ఇదే సమావేశంలో అఖిలభారత సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ జార్జి ఫెర్నాండేజ్ కూడా మాట్లాడారు.

ఆంధ్ర ఉద్యమం న్యాయమైన పోరాటానికి ఆదర్శమైనది. న్యాయంకోసం జరుగుతున్న నిరసనమాన్నట్టిది అని, శ్రీమతి ఇందిరాగాంధి నిరంకుశ దోరణి ఒక్కటే దీనిని కూడా నిరాకరిస్తున్నది అని విమర్శించారు.

జూనియర్ ఇంజనీర్లందరికీ ముల్కీ రక్షణ: హైకోర్టు కొత్తతీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20: 1956 నవంబర్ ఒకటవ తేదీనుంచి 1972డిసెంబర్ 30 వ తేదీలోగా తాత్కాలిక ప్రాతిపదికపై జూనియర్ ఇంజనీర్లుగా నియమించబడిన వారికి 1972 ముల్కీ నిబంధనల శాసనం రోని 3 వ సెక్షన్ క్రింద రక్షణ పొందే హక్కు గలదని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ విశ్వనాథరెడ్డి నిన్న తీర్పు నిచ్చారు.

నాన్ ముల్కీలనే కారణంపై ప్రభుత్వం జారీ చేసిన రిట్రెంచిమెంట్ ఉత్తర్వులను సవాలు చేస్తూ జూనియర్ ఇంజనీర్లు దాఖలు చేసిన రిట్ దరఖాస్తులపై ఆయన పై తీర్పునిచ్చారు.

పాలకొల్లులో బంద్ : నిరాహారదీక్ష

పాలకొల్లు, ఫిబ్రవరి 20: పాలకొల్లు పట్టణంలో నిన్న పూర్తి బంద్ జరిగింది. భోజన హోటల్సు,రిక్షాలు, మందులషాపులు మినహాయించి మిగిలిన అన్ని సంస్థలు, దుకాణములు మూసి వేశారు.

పాలకొల్లు ఆంధ్రసేన శిబిరములో నిన్న శ్రీ ఇనవల అప్పలస్వామి జై ఆంధ్రా ఆచార్య రిలే నిరాహారదీక్ష చేశారు.

---:o:---

శ్రీ కె. రఘురామయ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రధాన సచేతక్‌గా నిన్న నియమితులైనారు.

శ్రీ వోరా మొహంతా, శ్రీ కేదార్‌నాథ్ సింగ్‌లు ఉప ప్రధాన సచేతక్‌లుగా కొనసాగుతారు.

మూలశంకకు త్వరగా సమర్థమైన హెడన్‌సా విలేపనముతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!
Bensons-2141-TEL

రెండు కోట్లకు పైగా ప్రజలు 501 సబ్బును మాత్రమే ఉపయోగిస్తున్నారు.

- వారికి తెలుసు. 501 సబ్బుతో ఉతికిన బట్టలు శుభ్రంగా, కాంతివంతంగా ఉంటాయని.
- 501 సబ్బులో ఎక్కువ బట్టలు ఉతకవచ్చు మరియు వాటిని రాతిమీదవేసి కొట్టవలసిన పనిలేదు.
- 501 సబ్బు మిగతా సబ్బులకంటే ఎక్కువ రోజులు వస్తుంది.

కోట్లకొలది ప్రజలకు పసందైన సబ్బును మీరూ వాడండి
OBM-9508 TEL

తెలంగాణా ఉద్యోగుల సమ్మె

జి.వోలకు శ్రీ రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 20 : శ్రీ కె. రామకృష్ణారెడ్డి, (తెలంగాణ ఉద్యోగుల సంఘం కన్వీనరు) నేడొక ప్రకటన ద్వారా నిర్ణీతమైన గడువు ఉద్దేశించిన సమ్మెలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు తెలంగాణా ఉద్యోగులను అభినందించారు.

5వ రోజు సమ్మెలో ఏడు తెలంగాణా జిల్లాలలో సమ్మె నూటికి నూరుపాళ్లు జయప్రదమైందని, ఖమ్మం, మెదక్ జిల్లాలలో 95 శాతం జయప్రదమైనదన్నారు. నల్గొండలోనూ కూడా 90 శాతం జయప్రదమైనదని వివరించారు.

వరంగల్లు, అదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్,కరీంనగర్,నల్గొండ జిల్లాలలో కోర్టుల ఉద్యోగులు కూడాపాల్గొన్నారన్నారు. డైరెక్టరేటులో వాటర్‌వర్క్స్ వ్యవసాయం, సెంట్రల్ సర్వే, లాంగ్‌రిజర్వ్ వగైరాలలో సమ్మె 85 శాతం జయప్రదమైందన్నారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ బాయిలర్స్ ఇన్‌స్పెక్టర్, లఘుపరిశ్రమలు, విద్యాశాఖ వగైరాలలో 98 శాతం జయప్రదమైనదన్నారు.

గ్రామాభివృద్ధి అధికారులు (మాజీ వి. ఎల్. డబ్ల్యు. డి.లు) 95 శాతం సమ్మెలో ఉన్నారు.

హైదరాబాదు, సర్వీస్ అసోసియేషన్ వారు (తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్లు) రెండు రోజులు (ఈ నెల 27–28 తేదీలలో) సమ్మెలో చేరి, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం వాంచను బలపరచడానికి నిర్ణయించుకున్నారు, వారిని శ్రీ రెడ్డి అభినందించారు. ఇంతకు ముందే వీరు సమ్మెలో చేరి ఉంటే ఇంకా పోత్సాహంగా ఉండేదని, ఇతర ఉద్యోగులతో కలిసి తెలంగాణా జి.వోలు పనిచేయకుండా సహకరించాలని కూడా శ్రీ రెడ్డి ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కాకినాడ,

గంటల పంచాంగం

శ్రీ వరీధాని నం. మాఘ బహుళ చవితి

1973 ఫిబ్రవరి 21 బుధవారం బహుళ చవితి వ. 1–56, హస్త ఉ. 6-47, వర్జ్యం వ. 3–19 ల 5–01 కు. 1973 ఫిబ్రవరి 22 గురువారం బహుళ పంచమి వ. 3–10, చిత్రా వ. 8–23, వర్జ్యం వ. 2–30 ల 4–15 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకరు లేదని యొకరించి
నిరువరి యాత్మీయులు తమ మనందునకు కడు దా
రొరులకు నవి పేయుకునికి
నరాయణుడు పరమ ధర్మవథములెల్లన్
(మహాభారతము.)

శ్రీ వరీధాని నం. మాఘ బహుళ చవితి
బుధవారం

రష్యా ఆహార సమస్య

సోవియట్‌రష్యా వ్యవసాయరంగంలో ఇంతవరకూ చెప్పుకోదగిన అభివృద్ధి సాధించలేక పోయినదన్న విషయం పెద్ద రహస్యమేమీకాదు. ఆ దేశం పాలకులు తమ ప్రజలకి కావలసినంత ఆహార వస్తువులని ఉత్పత్తి చెయ్యలేకపోతున్నారు. ఇప్పటికి కొన్నినెలలుగా రష్యాలో ఆహారధాన్యాల కొరత వారికి ఆందోళన కలిగిస్తున్నటు వార్తలనిబట్టి గ్రహించవచ్చు. ఇటీవలే వెలువడిన ఒక సోవియట్ నివేదిక 1972 లో ధాన్యాల ఉత్పత్తి దిదురుచూసిన దాంకన్నా 300 లక్షల టన్నులు తగ్గినట్లు తెలుపుతున్నది. బంగాళాదుంపల ఉత్పత్తికూడా 145 లక్షల టన్నులడాకా పడిందట. దీనం తటి ఫలితంగా సోవియట్‌రష్యా అమెరికా మొదలయిన దేశాలవద్ద సుమారు 200 కోట్ల డాలరులు విలువచేసే ఆహారవస్తువులని కొంటున్నది. వియత్నామ్‌లో యుద్ధం ఆగటానికి (లేక వప్పందం జరగటానికి) కారణం ఇదే అని కొందరు గడసరివారు అంటారు; ఉత్తర వియత్నామ్‌ని వప్పించేట్లయితే ధాన్యం వగయిరా అమ్ముతానని అమెరికా షరతు పెట్టిన దని వీరి అభిప్రాయం. ఇది నిజమే కావచ్చు.

ఏదైనా అయినా కాకపోయినా వస్తు రష్యాలో పాలకవర్గాలవారు ఆహార ఉత్పత్తిని గురించి ఎంతో ఆందోళన చెందుతున్నట్లు అక్కడ రాజకీయాలలో కలుగుతున్న మార్పులు సూచిస్తాయి. సాధారణంగా చలికాలంలో సడిసరుంచు నేలమీద కొన్ని అంగుళాల మందంగా నిలిచి భూమిలోపల విత్తనాలకి రక్షగా ఉంటుందిట. వాతావరణంలోని మార్పులవలన మంచు తక్కువపడితే విత్తనాలు దెబ్బతిన వచ్చుట. ఇది జరిగినట్లయితే రాబోయే వసంతరుతువులో పెద్ద పెట్టున విత్తనాలు నాటినప్పటికి రష్యాలో ఆహారం కొరత ఏమాత్రం తగ్గక పోవచ్చుట. అప్పుడు రష్యా తిరిగి పాశ్చాత్యదేశాలనే ఆహారంకోసం ఆశ్రయించవలసి రావచ్చు.

ఈ మధ్యనే రష్యా వ్యవసాయశాఖ మంత్రి వలాడిమిర్ మాట్‌స్కెవిచ్‌ని తొలగించటం జరిగిందిట. ఇంతేకాక, వ్యవసాయ యంత్రసామగ్రిశాఖ అధికారి సెర్బీషెవ్ చెంకోనికూడా ఉద్యోగంలో నుంచి తీసివేశారుట. మాట్‌స్కెవిచ్ బదులు ప్రథమ ఉపప్రధాన మంత్రి డిమిట్రి పోల్యాన్‌స్కీని వ్యవసాయశాఖ మంత్రిగా నియమించారుట. (ఇది రాజకీయంగా సూస్తే ప్రమోషన్ కాదు. డిమోషన్ అంటారుట కొందరు సోవియట్ వ్యవహారాల నిపుణులు) త్వరలో ఈయనకూడా తనకి ముందు ఆ పదవిలో ఉన్నవారి మార్గంలోనే అధికారం కోల్పోవటం జరుగుతుందని ఒక సుప్రసిద్ధ బ్రిటిష్ వ్యాఖ్యాత అన్నారుట. సోవియట్ రష్యాలో ఉన్నటువంటి పరిపాలనా వ్యవస్థకూడా లేని భారత దేశంలో రష్యా అనుసరిస్తున్న విధానాలని అనుసరించటానికి పూనుకొనటం తగదేమోనని ఈ పరిణామాలన్నీ మరొక సారి గుర్తుచేస్తాయి.

పాతధోరణి

పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించినంతవరకూ కొత్తఅంశం ఏమీ లేదు. విధ్వంసం, హింస మాని శాంతి యుతంగా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలనే విజ్ఞప్తి ఉన్నది. ఈ విజ్ఞప్తినే రాష్ట్రపతి కొన్నిరోజుల ముందు పత్రికలలో ప్రకటనలద్వారా చేశారు. ఇప్పుడు తిరిగి అదే ధోరణిలో మాట్లాడి ఆంధ్ర ప్రాంతం ప్రజలలో చెలరేగిన భయాందోళనలు తొలగటానికి, కనీసం ఉపశమించటానికి మరేదీ చెప్పకపోవటం కేంద్ర అధికారవర్గాల వైఖరిలో మార్పు ఏదీ రాలేదని సూచిస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలో అసలు నేటి పరిస్థితులు ఎందుకు ఏర్పడినాయో ఆలోచించి చూసినట్లయితే బాధ్యత పూర్తిగా రాష్ట్ర, కేంద్ర నాయకులది మాత్రమే అని స్పష్టంగా తెలిసిపోతుంది. సమయుక్యతని బోధించేవారు దానిని పెంపొందించటానికి కావలసిన పనులు చెయ్యాలి. విభేదాలకి దారితీసే పనులు చేసి విభజన మంచిదికాదని వాదించటం సరికాదు.

ఆంధ్రప్రదేశ్ విభజనను కోరుతూ హైదరాబాద్ పంజాగుట్ట కాలనీకి చెందిన బాలలు ఊరేగింపు

ఉగాండా అధ్యక్షుడిపై కుట్ర జరుగుతోందా?

ఉగాండాలో అస్థిరంగానూ అలజడి దేశంనాదే నిర్వహించాలనే కొత్త కార్యక్రమాన్ని అధ్యక్షులు అమిన్ చేపట్టారు. కానీ ఈ కార్యక్రమం బెడిసికొట్టిందని ఆదేశం పౌరులు అనుకుంటున్నారు. దీనివల్ల ఆపియున్న స్థానే వ్యాపారంలో ప్రాధాన్యత ఉగాండా వారికి దక్కకపోగా, అరబ్బులకు దక్కిందట.

ఇప్పుడు అధ్యక్షుడు అమిన్ ప్రభుత్వం మీద ఆయన కోటలోనే తిరుగుబాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉగాండా సీనియర్ ప్రభుత్వ అధికారొకరు నాతో అన్నారు. తన పేరు మాత్రం బయట పెట్టవద్దని ఆయన కోరారు.

ఈ కుట్ర ప్రధానంగా ఒక కాబినేట్ మంత్రి చుట్టూ కేంద్రీకృతమై వున్నదని, ఆయన క్రైస్తవుడే అయినా ముస్లింలతో ఆయనకు సంబంధాలు బాహాటంగా వున్నాయని ఈ అధికారి అన్నారు.

ఈ మంత్రి తిరుగుబాటుకై ఉగాండా సైనికులను, సైనికాధికారులను క్రమంగా సమీకరిస్తున్నారట. అయితే ఈ పథకాలు ఎంతదూరం వెళ్ళాయో, వీరికి సైన్యంలో ఏవిధమైన మద్దతు వుందో చెప్పడానికి అధికారి నిరాకరించారు.

ఈమధ్య కొందరు (5–7 మంది) ఉగాండా వారికి మరణశిక్ష విధించడం జరిగినట్లు ఒక వార్త వినవచ్చింది. వీరిని ఒక గెరిల్లా శిబిరం మీదదాడిచేసి పట్టుకోవడం జరిగిందట. వీరిలో ఒక సైనికాధికారి, ఒక పోలీసు కూడా వున్నారట. ఈ వార్త విన్న తరువాత సైనికాధికారి చెప్పిన కథలో కొంత నమ్మకం కుదురుతుంది.

స్థానికంగా జరుగుతున్న అనేక ఆందోళనలలో ఆ మంత్రికి వధాపాత్రవున్నట్లు కనిపిస్తున్నప్పటికీ ఆయన తమ ప్రాణం గురించి ఎంత ఆందోళన పడుతున్నారో ఈటి గురించి కూడా అంత ఆందోళన పడుతున్నట్లుందని ఆ అధికారి చెప్పారు.

ఈ మధ్య ఉగాండాలో కొందరు ప్రముఖులు మాయమవడం జరిగింది. వారిలో కొందరు చాలా విద్యావంతులైన సుశిక్షితులైన సైనికాధికారులు కూడా వున్నారు. వీరిలో కొందరని చంపివేసినట్లు తెలుస్తోంది. అయితే కొందరు మాత్రం ఎలాగో తప్పించుకుని జయప్రదం అయ్యే అవకాశం వున్న కుట్రదేనికైనా సహాయపడదామని చూస్తున్నారట.

వ్యాపారంలో అరబ్బులు ప్రాముఖ్యత సంపాదించడంతో ఆఫ్రికన్లలో కలిగిన అసంతృప్తిని గురించి ప్రస్తావిస్తూ, ఆఫ్రికావారిపరంచెయ్యబడినట్టు అనుకున్న కంపాలాలోని రెండు పెద్దసంస్థలను నిజానికి లిబియావారు స్వాధీనం చేసుకుంటున్నారని ఆ అధికారి చెప్పారు.

ఉగాండా ఆంతరంగిక వ్యవహారాలలో లిబియా వారి ప్రమేయంలో, ఇంకా ఇతర అరబ్బులు ప్రమేయము ఎక్కువై పోతున్నందుకు దేశంలో ఆందోళన వ్యక్తమవుతోందం ఆయన చెప్పారు.

గత సంవత్సరం అరబ్ రాజ్యాల నుంచి ఉగాండాకు బాగా సహాయం అభించింది. ఉగాండా అభివృద్ధి సంస్థకు లిబియా 10 లక్షల డాలర్లు విరాళం ఇచ్చింది. లిబియా – ఉగాండా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు చేయడానికై మరో 40 లక్షల డాలర్లు ఇవ్వడానికి హామీ ఇచ్చింది. సౌదీ అరేబియా 30 లక్షల డాలర్లు ఇచ్చింది. ఒక మసీదు కట్టడానికి చిల్లర బహుమతులుగా 8వేల డాలర్లు ఇచ్చింది. ఇవన్నీకాక మరింత సహాయానికి హామీలు వచ్చాయి. వీనిలో లిబియాలోని ఇస్లాం ప్రచారక సంఘం వారు 10 లక్షలడాలర్లు సేకరించి ఇస్తామని హామీ నిచ్చారు. ఇస్లాం సంస్థల నిర్మాణానికై మరో 20వేల డాలర్ల మేరకు హామీ వుంది.

ఉగాండాకు అరబ్ దేశాలనుంచి అనేకులు నిరంతరం వస్తున్నారు. ఈజిప్టు వారు కొందరు డాక్టర్లువి, సాంకేతిక నిపుణులని పంపించారు. ఈ నెలలో దాదాపు 00 మంది ఉగాండా వారు శిక్షణకై లిబియా వెళ్ళారు.

అయితే అరబ్ దేశాలు ఇన్నివిధాల సహాయాలు చేస్తున్నా తిన్నగా ప్రభుత్వానికి సహాయాన్ని అందజేసినది ఒక సౌదీ అరేబియా మాత్రమేనని విమర్శ వున్నదని నాకు సమాచారం చెప్పిన అధికారి చెప్పారు. ముస్లిం ప్రాంతాలలో అనుసత్రులు మసీదులు కట్టడం మంచిదే అయినా ఇందువల్ల క్రిస్టియానిటీ అభివృద్ధి ఇతర విద్య, వైద్య, ఇంజనీరింగ్ నిపుణులు లేని లోటును ఇది భర్తీ చేయలేదని ఆయన అన్నారు.

ఇకపోతే అరబ్బుల సహాయం ఇస్లాం మత సంబంధమైన వాటికే లభించింది తప్ప మామూలు వధకాలక కాదని లిబియా రాజప్పులు పంపించిన నిపుణుల సామర్థ్యం ఉగాండా అవసరాలకు ఎంత మాత్రం సరిపోదని స్థానికంగా ఒక అసంతృప్తి ప్రబలిందని ఆయన అన్నారు. పూర్వం అమిన్ వారి రాజకీయాలలో వున్న వ్యాపారాలపై లిబియా చూపిస్తున్న ఆసక్తి ఈ అసంతృప్తిని మరింత రెచ్చగొట్టిందట.

జీన్ పియర్ ఖౌలి

ఆంధ్ర సోదరులు

అర్యా, తెంగాణా వారిపై విమర్శలు చాలా వ్రాస్తున్నారు ఆంధ్రులు. తెంగాణాలో ఆంధ్ర వారిపై అత్యాచారం జరిపిన వారు, అది వారి సొంత అభిప్రాయంతో చేసింది మాత్రం కాదు. ఎవరో వారికిలా చెప్పి, రెచ్చగొట్టి చేయించారు. అందువలన అమాయకులు. హైదరాబాదులో ప్రతి రిక్షావాడూ "ఆంధ్రులు చాలా మంచి వారు" అంటాడు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఆంధ్ర వారిపై దురభిప్రాయం ఉండడానికి కారణమేమిటో?

తెంగాణా వారు చేసిన ఘోరాలు ఆంధ్ర సోదరీమణులు అనుభవంలో వ్రాసింది చదువుతూ చాలా బాధ పడుతున్నాము.

మా నుట్టుకు మాకు ఆంధ్రులపై మంచి అభిప్రాయం ఉంది. మా అభిప్రాయం తెలుపుకోవడానికి మాత్రం మేమీ ఉత్తరం వ్రాస్తున్నాము.

ఎన్. కృష్ణ (అధ్యక్షుడు)
డి. పి. హనుమంతరావు (కార్యదర్శి),
ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్
హైదరాబాద్—500024

సోదర విద్యార్థులకొక సూచన

అర్యా, మన ఆంధ్రజాతికి వాటిల్లుతున్న ఘోర అన్యాయమును మొదటిసారిగా గుర్తించి ఆంధ్రోద్యమమునకు నాంది పల్కినవారు విద్యార్థులే. ఈ ఉద్యమములో వారు వహించుచున్న పాత్ర శ్లాఘనీయము.

ఉద్యమమిప్పుడు గట్టి పడినది. ఇట్టి సమయములో విద్యార్థులు చేయవలసిన దేమియును లేదు. చేయవలసినదంతయు ప్రజలే చేయుచున్నారు. కావున వారు తిరిగి చదువులోకి ఎందుకు ప్రవేశింపరాదు? అనగా నా ఉద్దేశము తిరిగి విద్యాలయములకు వెళ్లమని కాదు. స్థానిక అధ్యాపకులతో చర్చించి, ఒక సంఘముగా నేర్పడి, ఒక దైవందిన కార్యక్రమము నేర్పరుచుకొని, దాని ప్రకారము విద్యాభ్యాసమేల చేయరాదు? అట్లు చేసినచో, అటు చదువే కాక, ఇటు ఉద్యమమునకు కావలసిన సలహాలను కూడ అధ్యాపకుల నుండి పొందవచ్చును. అమ్మాయగు కాలమిష్టము జరుగదు.

కావున సోదర విద్యార్థులందరూ నా సూచనను పరిశీలించి, అట్టి సంఘమును నేర్పరుచుకొని, తిరిగి చదువులో ప్రవేశింపుదురని ఆశిస్తాను.

జై ఆంధ్ర!
మాదిరాజు వేంకటేశ్వరరావు,
4/10 బ్రాడీపేట,
గుంటూరు—2.

'తీరని నష్టం'

అర్యా! బహుమతులైన కాలం పోతే మరలా రప్పించడం మన చేత గాదనే సత్య సత్యం అందరికి తెలిసిందే. ధనం మరలా సంపాదించవచ్చు. పదవులు అదృష్టం వరించ వచ్చు కాని విద్యార్థులకు ఒక సంవత్సరం వృధా అయితే కలిగే నష్టం తిరిగి ఎవరు తీర్చలేని నష్టమనవచ్చు.

సంవత్సరం వృధా అయితే ప్రభుత్వోద్యోగానికి వయో పరిమితి విషయంలోనే గాక వారి జీవితం నిరుత్సాహం, నిస్పృహలు తోడై భావి భవిష్యత్తును, అసలు ఉద్యోగాలు లేక కాలం వృధా అవుతుండే యీ సమస్య ఎదుర్కోవడం తీరని నష్టమే అనాలి.

ఆబాంగోపాలాన్ని ఉద్రేకపరచిన ఏకనాదం "జై ఆంధ్ర" కోరిక ప్రకారం ప్రత్యేకాంధ్ర ఏర్పాటు చేసి, పానశాలలు కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తిరిగి వెంటనే తెరపించి, విద్యార్థుల భావి భవిష్యత్తును దిద్దే బాధ్యత ప్రభుత్వంపై వున్నదనే విషయం విస్మరిస్తే యెలా?

వి. అల్లూరి వరకృష్ణ
వి. అల్లూరయ్య చౌదరి,
7వ క్రాస్‌రోడ్డు,
రామిరెడ్డి పేట
నరసరావుపేట.
గుంటూరు జిల్లా

సమైక్య ఆంధ్ర ఉండవలెనంటే!

అర్యా, యావదాంధ్ర ప్రజలు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావలెనని కోరుచున్నందు నవే ఆంధ్ర నాయకులు ప్రత్యేక ఆంధ్రకై నిరంతర ప్రయత్నము చేయుచున్నారు. అయినను మన ప్రియతమ కేంద్ర నాయకులు కొందరు సమైక్యతగనే యుండవలెననియు, సంప్రదింపులకు రమ్మనియు కోరుచున్నారు.

ముల్కీ నిబంధనలు వెంటనేపూర్తిగా రద్దుపరచి ఆంధ్ర రాజధానిని లోగా జప్తును వాంచూ నిర్ణయించినటు విజయవాడ— గుంటూరు పట్టణముల మధ్యకు హైదరాబాదు నుంచి వారిచ్చి సహో ఆంధ్ర నాయకులు —ఆంధ్ర ప్రజలు సమైక్యతకు తప్పుకొందురని తోచును.

సంపిన కృష్ణప్రసాద్,
పార్కు రోడ్,
విజయవాడ—1.

మంచి దారి

అర్యా, పదవి కోసరం పరువు పోగొట్టుకొని ప్రజలలో విశ్వాసాని కోల్పోయి, సంఘంలో గౌరవాభిమానాలు సురక్షించి, సమైక్యత కోసరం కృషి చేసిన ప్రతినిధులారా. పాపం పండకుంటుందనుకున్నారా.. అయ్యో పాపం...!

ఇప్పటికైనా తప్పును ఒప్పుకొని సభ్యులు శ్రీ అప్పలనాయుడుగారు ఒక సారి "కాంగ్రెస్‌కు, పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా సమర్పించినట్లు అంతా సమర్పించి "జై ఆంధ్ర" అని ప్రజల మధ్యకు వచ్చితే మంచిది.

అవకాశం పోతే, ప్రజల మధ్యకు వచ్చినా క్షమించే దృష్టిలో లేరు. మిమ్మల్ని ఎన్నుకున్నది ప్రజాసేవ కోసరం, సంఘాభివృద్ధి కార్యక్రమాల సాధనం అనే విషయం మరచడం నిన్న నీవు మరచినట్లే. కాదా..?

సమైక్యతా సోదరులారా యిప్పటికైనా నిజాన్ని గ్రహించి "జైఆంధ్ర" అంటూ ఉద్యమంలో చేరితే మంచిది.. అవునా..? అది మంచి దారి..

జై ఆంధ్ర
పులవ చినఅల్లూరయ్య,
7 వ క్రాస్ —రామిరెడ్డి పేట,
నరసరావుపేట—ఆంధ్ర.

జై ఆంధ్ర

అర్యా! సమైక్యతో సమైక్యతో అంటూ పత్రికలలో ప్రకటనలిచ్చే, సమైక్యతావాదులైన కొందరు ఆంధ్ర నాయకులు, తమ తమ నియోజక వర్గాలకు వెళ్లి తమను గెలిపించిన ప్రజలకు సమైక్యతా మంత్రాన్నుపదేశించి ప్రత్యేకాంధ్ర వుద్యమాన్ని అరికట్టవచ్చును కదా! కానీ ఆ ధైర్యం గుండెదిటువూ ఈ సమైక్యతా నాయకులకు లేదు. కనుకనే హైదరాబాద్ నగరపు సరిహద్దులను దాటిరాలేక పోతున్నారు.

తే 10—2—73న మద్రాసు మీనంబాక్కం విమానాశ్రయంలో దిగిన— కొత్తగా కేంద్రప్రభుత్వంలో పార్లమెంటరీ వ్యవహారాల ఆంధ్రమంత్రి కొత్త రఘురామయ్యగారు— చెన్నపురి ఆంధ్ర విద్యార్థి సమితిసభ్యులూ, ఆంధ్ర నలుమూలలనుండి వచ్చిన విద్యార్థి ప్రదర్శకులూ చేసిన వ్యతిరేక నినాదాలను ఏనలేక ఎదురుగా వస్తే ఏమి వుపద్రవము జరుగునో యని, తనకు స్వాగతం చెప్పడానికి వచ్చిన పెద్దలను కూడా కలుసుకోనకుండా దొడ్డి దారిన తప్పించుకపోయిన విషయం మన ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే. సమైక్యతో అంటూ గొంతు చించుకుంటున్న మహా మహానాయకులు తమన అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారంటే ఇంతకంటే హాస్యాస్పదమైన సంఘటన మరోటి వుండదు.

ఇందిరాగాంధిగారు కాదుగదా ఆవిడకు అన్ని విధాల అండదండలనిచ్చే అఖిలభారత రాజ్యాధినేతలు చెప్పినా ఆంధ్రప్రదేశ్ విభజన అని వార్యం. ప్రత్యేకాంధ్ర వస్తుంది. వచ్చి తీరుతుంది. ఈ ప్రజావుద్యమాన్ని, ఎవరూ ఆపలేరు. ఇది చరిత్ర చెప్పే పాఠం. భావి ప్రత్యేకాంధ్ర రాష్ట్రానికి ప్రధాని ఇందిరాప్రియదర్శిని ప్రారంభోత్సవం చేస్తారూ, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ప్రారంభోత్సవపు వేడుకలను ఫిలిమ్స్ డివిజన్ వారు కనీసం 500లో అడుగుల చిత్రాన్ని నిర్మిస్తారు. దేశం నలుమూలలా ప్రదర్శిస్తారు. కన్నుల పండువుగా ముక్కోటిఆంధ్రులూ తిలకిస్తారు. ఇది జగమెరిగిన సత్యం. ప్రత్యేకాంధ్ర తథ్యం! తథ్యం!! తథ్యం!!!

జై ఆంధ్ర.
డి. యస్. పాత్రుడు,
18 14 తేక్‌ప్యూరోడ్ 2వ లేన్,
వెస్ట్ మాంబలం,
మద్రాసు—600033

"అడినమాట దాటరాదు"

అర్యా, "ప్రత్యేక ఆంధ్ర" కోసం ఆంధ్రమంత్రులు తమ పదవులకు రాజీనామాలు యిచ్చినారు. అప్పుడు కూడా ఇందిరమ్మ నిద్రనుండి లేవలేదు. తరువాత అధికసంఖ్యలో కాంగ్రెసు వాదులు — 5—2—73 తేదీనాడు "ప్రత్యేక ఆంధ్ర" రాజధాని (మధ్యకర్నూలు సూత్రప్రాయంగానైనా అంగీకరించకపోతే) కాంగ్రెసులు తమ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా యిస్తామని ప్రకటించారు. అప్పుడు కూడా ఇందిరమ్మ ఏమాత్రం ఆంధ్ర వాయకులను లెక్కచేయలేదు. కారణం అమెకే తెలియాలి.

అనుమాటు ప్రకారం తమ కాంగ్రెసు వాయకులు, తమ తమ నియోజక వర్గాలకు వెళ్లి తమను గెలిపించిన ప్రజలకు సమైక్యతా మంత్రాన్నుపదేశించి ప్రత్యేకాంధ్ర వుద్యమాన్ని అరికట్టవచ్చును కదా! కానీ ఆ ధైర్యం గుండెదిటువూ ఈ సమైక్యతా నాయకులకు లేదు. కనుకనే హైదరాబాద్ నగరపు సరిహద్దులను దాటిరాలేక పోతున్నారు.

తే 10—2—73న మద్రాసు మీనంబాక్కం విమానాశ్రయంలో దిగిన— కొత్తగా కేంద్రప్రభుత్వంలో పార్లమెంటరీ వ్యవహారాల ఆంధ్రమంత్రి కొత్త రఘురామయ్యగారు— చెన్నపురి ఆంధ్ర విద్యార్థి సమితిసభ్యులూ, ఆంధ్ర నలుమూలలనుండి వచ్చిన విద్యార్థి ప్రదర్శకులూ చేసిన వ్యతిరేక నినాదాలను ఏనలేక ఎదురుగా వస్తే ఏమి వుపద్రవము జరుగునో యని, తనకు స్వాగతం చెప్పడానికి వచ్చిన పెద్దలను కూడా కలుసుకోనకుండా దొడ్డి దారిన తప్పించుకపోయిన విషయం మన ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే. సమైక్యతో అంటూ గొంతు చించుకుంటున్న మహా మహానాయకులు తమన అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారంటే ఇంతకంటే హాస్యాస్పదమైన సంఘటన మరోటి వుండదు.

ఇందిరాగాంధిగారు కాదుగదా ఆవిడకు అన్ని విధాల అండదండలనిచ్చే అఖిలభారత రాజ్యాధినేతలు చెప్పినా ఆంధ్రప్రదేశ్ విభజన అని వార్యం. ప్రత్యేకాంధ్ర వస్తుంది. వచ్చి తీరుతుంది. ఈ ప్రజావుద్యమాన్ని, ఎవరూ ఆపలేరు. ఇది చరిత్ర చెప్పే పాఠం. భావి ప్రత్యేకాంధ్ర రాష్ట్రానికి ప్రధాని ఇందిరాప్రియదర్శిని ప్రారంభోత్సవం చేస్తారూ, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ప్రారంభోత్సవపు వేడుకలను ఫిలిమ్స్ డివిజన్ వారు కనీసం 500లో అడుగుల చిత్రాన్ని నిర్మిస్తారు. దేశం నలుమూలలా ప్రదర్శిస్తారు. కన్నుల పండువుగా ముక్కోటిఆంధ్రులూ తిలకిస్తారు. ఇది జగమెరిగిన సత్యం. ప్రత్యేకాంధ్ర తథ్యం! తథ్యం!! తథ్యం!!!

జై ఆంధ్ర.
డి. యస్. పాత్రుడు,
18 14 తేక్‌ప్యూరోడ్ 2వ లేన్,
వెస్ట్ మాంబలం,
మద్రాసు—600033

మ ప వి

'మా ఊరి సమస్య' శీర్షికకి రాసే వారందరూ తమ లేఖలని వీలయినంత క్లుప్తంగా, పూర్తిగా తెలుగులోనే రాయడం అవసరమని మనవి.

పాఠకుల లేఖలు

మనరాజధాని —రాళ్లబండి



ఆంధ్రపత్రిక వినోదం

శ్రీమద్రామాయణము సుందరకాండ

శ్రీయామిజాల పద్మనాభ స్వామి

షష్ఠవర్గ

లంకాభరణ మిత్యేవ
సౌమ్యత మహో కపిః
చచార హనుమాం స్తత్ర
రావణస్య సమీపతః 15

నిజంగా యీ భవనం లంకకి శోభారూపమైన వగ అని అనుకుని హనుమంతుడు ఆ భవనానికి దగ్గరగా తిరగ నారంభించాడు. (ఆ భవనానికి పాటివచ్చేది యింకొకటి లంకలో కనిపించనందున యింత సంపన్నమైన ప్రాసాదం రావణునిదే అనే నిశ్చయబుద్ధితో దానిని లంకకి ఆభరణంగా దించుకొని ఆ ప్రక్కనెక్కడైనా సీతమ్మ ఉండవచ్చుననే ఊహతో దానికి దగ్గరగా తిరగ నారంభించాడు).

(అధికపాఠం)

సంక్షిప్య చాత్మనః కాయం
ప్రవిశ్యానువశీతః
చింతయామాస మనసా
ముహూర్తం ధ్యాన మాశ్రితః
కపి ప్రవీరో హనుమాన్
రాఘవప్రియ కామ్యయా
కీదృశీ బంధనే బద్ధ ముక్తా
వా స్త్రైరచారిణీ
కాశ్చ రక్షంతి రాక్షస్యః
కథం రూపాచ మైథిలీ
నదృష్ట పూర్వాచమయా
దైదేహీ జనకాత్మజా
ఇంగితై శ్చామహాత్మస్య
మయాజ్ఞేయా భవిష్యతి
వీనం బుద్ధిం తదాకృత్వా
హనుమాన్ మారుతాత్మజః
అన్వియేష తదా సీతాం
రాఘవప్రియ కామ్యయా
వ వికామం విమానేషు
వివతన్ పాదపేషు చ
విచచార కపి ర్దండకాం
లఘువ్రక్రమ విక్రమః)

(హనుమంతుడు తన మేను సూక్ష్మంగా చేసుకున్నాడు. ఎవరికీ కనిపించక ప్రవేశించాడు. శ్రీరాముని పని గురించి కొంతసేపు ఆలోచించాడు. సీతాదేవిని అక్కడ బంధించి వుంచాడు? లేక యిచ్చ వచ్చినట్టు తిరుగనిచ్చి విడిచి పెట్టాడా? రాక్షసకాంతలు కావుగా వున్నారా? ఆమె ఎలా ఉంటుంది. ఇంతకుముందు నేను జానకిని చూడలేదు. మరి గుర్తుపట్టడం ఎలాగ? మనసా ఊహించి గుర్తించవలసి వున్నది...అని అనుకున్నాడు. విమానాలమీదా, చెట్లమీదా తిరుగుతూ చూస్తున్నాడు...ఇందులో సముచితంగా చెప్పవలసేది లేదు సీత దిర్బంధంలో వుందా? స్వేచ్ఛగా తిరుగుతూందా? అని అనుకోడం తెలియక్కున్న పని. ఇంతకుముందామెను చూడలేదు. ఆమె ఏలా వుంటుందో? అని హనుమంతుడనుకోడం మరీ అవివేకం—కనక ఇది 'దోవుడువాసం' వంటి అధికభాగం అనుకోడం తప్పుకాదు. కొన్ని ప్రతులలో వున్నది కనక యిక్కడ వ్రాయవలసి వచ్చింది.)

[సశేషం]

ట్రిగర్ మదన్

36

పతంజలిసేథీ రామవాయేర్కరీ



జాస్యం వలదు

అర్యా, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అల్లకల్లాలను గురించి ఆంధ్ర నాయకులు, ప్రధాన మంత్రిని కలుసుకొని విన్నవించినట్లు తెలుస్తున్నదే గాని వారు చెప్పిన ఆందోళనకరమైన విషయాలు గురించి ఆమె విన్నట్లుగాని, తిరుగు చెప్పినట్లుగాని యేమీ తెలియుటలేదు. మరలా రేపు కలసుకుంటామని, నీరు వాయిదా చెప్పుకుంటున్నారు. రేపు యేమవుతుందోనని, ప్రజలు ప్రతిరోజూ యెదురు చూస్తున్నారు. ఇట్లా జాప్యం జరుగుటవలన ప్రజల ప్రాణాలతో చెలగాటం మరింతగా యున్నది.

ఇకనైనా ప్రధాని వక నిర్ణయానికి వచ్చి, ఆంధ్రా — తెలంగాణా నాయకులకు కఠిన విధంగా రాష్ట్రాన్ని తక్షణం విభజించి, ప్రజాదరణ పొందగలరని నమ్ముచున్నాను.

పద్మాడి వెంకటేశ్వర్లు,
స్టాన్‌హాపున్ పేట,
లక్ష్మీపురం, నెల్లూరు—2.

"మా ఊరి సమస్య"

వంతెన కొరత

(10రూ. లు బహుమతిపొందిన లేఖ)

మా ఊరికి ఒక పెద్ద కాలువ ఉంది. దీనిని జనం బల్లకట్టుమీద దాటాలి, అని తరుచు మునిగిపోతూ ఉంటాయి. కనుక వంతెన అవసరం.

కళ్యాణపు ధర్మరాజు, గంజ్రేడు పో.
పుట్టకొండ, కాకినాడ తా. (తూ గో.జి.)

ఆదోని రోడ్డు

మా ఊరి రోడ్లమీద సైకిలు రొక్కితే విమురలు ఊడిపోతాయేమో అనిపిస్తుంది.

కె. ఎంకుమార్, ఆదోని 518301
సీనియర్ ఇంటర్, కర్నూలు జి
ఎ. ఎ. హెచ్. కాలేజి

భద్రంపల్లె కొరత

1400 మంది వనితలుకల మా ఊరు మేజరు పంచాయతీ కాని వారికి మరుగుదొడ్డి సౌకర్యంలేదు.

బి. కొండారెడ్డి, భద్రంపల్లె గ్రామం,
పులివెందుల తాలూకా,
క. జి.

పాఠశాలే...

మాకు ప్రాథమిక పాఠశాల కావాలని వునాదులుకూడా వేయించారు. పని మధ్యలో ఆగిపోయింది. ఆచోటు ఇప్పుడు ఎందరికో పాయిఖానాగా ఉపయోగపడుతున్నది. పాఠశాల గ్రంథాలయంలో నడుపుతున్నారు.

పి. సీతారిరావు, పరవ దుగిరాల.
చిత్తూరి, (గుం. జి.)

బొబ్బిలివద్ద గూడ్సురైలు పట్టాలు తప్పిన సంఘటన

— ఫిష్‌ప్లేట్లు తొలగించిన కారణంగా

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20 : ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి బొబ్బిలి సమీపంలో డోంకినవలస—బొబ్బిలి మధ్య గూడ్సు రైలు పట్టాలుతప్పింది. మూడువ ట్రిప్ ఫిష్‌ప్లేట్లు, రెండు పట్టాలు తొలగించబడిన కారణంగా ఈ గూడ్సు రైలుకు చెందిన రెండు డీజిల్ ఇంజన్లు, 8 బోగీలు పట్టాలు తప్పినవి. గూడ్సు రైలులో వున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

తెన్నేటి ప్రభృతుల విజ్ఞప్తి

శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ గౌతు లచ్చన్న ఇక్కడ 18 వ తేదీన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ఉద్యమం ప్రశాంతంగా సాగుతున్న దృష్ట్యా, పట్టణంలో 144 వ సెక్షన్ కింద విధించిన నిషేధాజ్ఞలను తొలగించాలని కోరారు. సి. ఆర్. పి. ని, మధ్యప్రదేశ్ పోలీసులను, సైన్యాన్ని ఉపసంహరించాలని కోరారు.

శ్రీ ఎన్. జి. రంగా 18 వ తేదీన శ్రీకాకుళంలోని సత్యాగ్రహ శిబిరం సందర్శించారు. విద్యార్థి కార్యావరణ సంఘం తరపున శ్రీ ఎం. భీమారావు స్వాగతం చెప్పారు. శ్రీ రంగా వీరి కృషిని ప్రశంసించారు.

బత్తిలి సర్పంచ్ రాజీనామా

బత్తిలి సర్పంచ్, జ్యోతిషశాస్త్రవేత్త శ్రీ ఎన్. నారాయణరావు ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతుగా రాజీనామా చేశారు. ఆయన బత్తిలి పాతపట్నం పోలీస్‌స్టేషన్‌పై జై ఆంధ్ర పతాకాన్ని ఎగురవేయగా పోలీసులు అరెస్టుచేసి తర్వాత విడుదల చేశారు. ఆయన ఈ నెల 15 నుంచి 7 రోజులపాటు నిరాహారదీక్ష జరిపారు. మార్చి 2 లోగా ఆంధ్ర రాష్ట్ర ప్రకటన రాగలదని, 22 నాటికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగలదని ఆయన జోస్యం చెప్పారు.

మహిళల నిరాహారదీక్షలు

స్థానిక మహిళామండలి సభ్యుల రిలే నిరాహారదీక్షలు జరుపుతున్నారు. శ్రీమతి వంగా చిట్టెమ్మ అక్కారెడ్డి నాయకత్వం వహించారు.

జిల్లా ఆంధ్ర సేన

విద్యార్థి కార్యావరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. భీమారావు అధ్యక్షతన జరిగిన సభలో అయిదుగురు సభ్యులతో జిల్లా ఆంధ్ర సేన కార్యవర్గం ఏర్పాటయింది. (స్వ.వి.)

—:o:—

బి. ఎస్. మూర్తి ప్రకటనపై విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 20 : వెనుకబడిన జాతులు, షెడ్యూల్డు తెగలకు చెందిన వారమని శ్రీ బి.ఎస్. మూర్తి, ఎం. ఆర్. కృష్ణ సహా పదిమంది నాయకులు ఢిల్లీనుండి చేసిన ప్రకటన వాస్తవాన్ని గుర్తెరిగి చేసిన ప్రకటన గాదని, ఆంధ్రలో జరిగే మహోద్యమాన్ని గమనించకుండా ఢిల్లీనుండి ఈ ప్రకటనలు చేయడం విజ్ఞతకాదని విజయవాడ పట్టణ రజక సంఘం అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి నరసింహమూర్తి విమర్శించారు. "ఆంధ్ర ఉద్యమం మొదలైననాటినుండి ప్రత్యేకాంధ్రయే తమ ధ్యేయమని వూరేగింపులు, నిరాహారదీక్షలు, పికిటింగులు చేస్తూ లాఠీఛార్జీలు, శిక్షలు అనుభవిస్తూ వెనుకబడిన జాతులు, దళితవర్గాలలో అనేకమంది యువకులు పోలీసు కాల్పులలో ప్రాణార్పిస్తే, కనీసం వారి ఆత్మశాంతికి సంతాపం తెలుపుటకు నోచుకోని ఈ పెద్దలు 80 శాతం గల వెనుకబడిన దళితవర్గాలకు ప్రతినిధులమని చెప్పుకోటం చూసి విస్తుపోతున్నారు.

ఇట్టి ప్రకటనలు చేయడంకన్నా ఆంధ్ర జిల్లాలో పర్యటించి వాస్తవాలను పరిశీలించి ఉంటే సంతోషించేవారు. శ్రీ బి. ఎస్.మూర్తి గారు తమ నియోజక వర్గంలోని వూళ్లనైనా పర్యటించి ప్రజల మనోభావాలు తెలుసుకోవడం సముచితం. ప్రజల తీర్పు ననుసరించి ఇప్పటికైనా ఆంధ్ర ఉద్యమంలో పాల్గొనగలరని ఆశిస్తున్నారు అని శ్రీ నరసింహమూర్తి తన ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

దేవానందరావు ప్రకటనపై క్రైస్తవ నాయకుల విస్మయం

నరసాపురం, ఫిబ్రవరి 20 : ఆంధ్ర క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడుగ రాజకీయ రంగంలో ప్రవేశించిన మాజీ మంత్రి శ్రీ దేవానందరావు చేసిన ప్రకటన క్రైస్తవ నాయకులను విస్మయం కలిగించినదని, రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఎస్. జి. బి. లో 50 శాతం పైబడి క్రైస్తవులు, ఆదిఆంధ్రులు, తదితర జాతుల వారు కలరని స్థానిక క్రైస్తవ నాయకులు శ్రీ సుబ్బయ్య పాల్ నేడొక ప్రకటనలో శ్రీ దేవానంద రావును విమర్శించారు. ఆంధ్రకు చెందిన 12 జిల్లాలలోని క్రైస్తవులు తెలంగాణా ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ మంత్రిని తమ నాయకునిగా గుర్తించవలసిన ఆవశ్యకత ఎంతమాత్రం లేదని, ఆంధ్ర ప్రాంతమునకు వేరొక సంఘం ఏర్పాటు చేయగలమని కూడ శ్రీ పాల్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రం సాధించేవరకు ఉద్యమం సాగుతుంది

తునిసభలో ఆనంద గజపతి ప్రకటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 20 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం విషయంలో ఎలాంటి వివాదంలేదని, సోషలిస్టు లక్ష్యాల సాధనకు శ్రీమతి గాంధి నాయకత్వం కొనసాగాలని పి. వి. జి. రాజు కుమారుడు శ్రీ ఆనందగజపతిరాజు మొన్న సాయంత్రం తునిలో జరిగిన ఒక బహిరంగ సభలో పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ అధ్యక్షుడు శ్రీ సాగి సీతారామరాజు సభకు అధ్యక్షత వహించారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సిద్ధించేవరకు వుద్యమం కొనసాగాలని, ఈ ఉద్యమం ప్రజా ఉద్యమమని, ఏవ్యక్తి నాయకత్వంకింద నడుస్తున్నదికాదని శ్రీ ఆనందగజపతి అన్నారు.

శ్రీమతి ఎన్. విజయలక్ష్మి (ఎం.ఎల్.ఎ) శ్రీ కె. వి. ఎన్. పద్మనాభరాజు (ఎం.ఎల్.ఎ) శ్రీ జి. సూర్యనారాయణ (ఎం.ఎల్.ఎ.) శ్రీ ఎన్. ఆర్. ఎ. వి. కృష్ణం రాజబహదూర్ కూడా ప్రసంగించారు.

అంతకుముందు గిరిజన కేంద్రమైన పాడేరులో శ్రీ ఆనందగజపతిని ఏనుగులతో వూరేగించారు. ఈ వూరేగింపులో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన గిరిజనులు పాల్గొన్నారు. శాసనసభ్యులు శ్రీయుతులు కె.ఎ.ఎన్. పద్మనాభరాజు, జి. సూరన్న, వి. పాలవల్లి శరద ప్రసంగిస్తూ ఉద్యమం తీవ్రం చేయాలని విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

—:o:—

విద్యార్థి నాయకుల ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 20 : స్టూడెంట్సు జాయింట్ ఎక్షన్‌కమిటీ బిక్కం భానుమూర్తి, నేతాజీ (ఫ్రెండ్సు) సొసైటీ పి. ఆర్. కిశోర్ బాబు (అధ్యక్షులు), జాయింటు సెక్రటరీ పి. రంగనాథ్ (స్వతంత్రసేన) ఇలా తెలియజేస్తున్నారు.

మొన్న 1వ టవున్ పోలీసుస్టేషన్ పికెటింగ్‌లో అరెస్టు అయిన వారిలో స్త్రీలు, యువకులు విద్యార్థులు ఉన్నారు. కృష్ణలంక మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కాట్రగడ్డ వెంకటరత్నమ్మ గారికి గుండెల్లో నొప్పివచ్చి పడిపోయినారు. విద్యార్థి నాయకుడు బిక్కం భానుమూర్తి వెళ్లి డాక్టరును తీసుకు రావలసినది అని కోరగా పోలీసు అధికారి డాక్టరు ఎవరు లేరు మీరు ఎవరు అయినా తీసుకు వెళ్లవచ్చు అని అన్నారు. కనీసము ఫోను చేయుటకు జనా అనుమతి ఇవ్వలేదు. మా స్వంత డబ్బులుపెట్టి మందులు బ్రతిమలాడి తెప్పించుకొనవలసి వచ్చింది. స్టేషను ఆవరణ శాంతియుతముగా ఉన్న స్త్రీలపై లాఠీ ఛార్జీచేయించారు.

గుణదలలో కాకాని బ్రిగేడ్ శాఖ

విజయవాడ, ఫిబ్రవరి 20: గుణదలలో కాకాని బ్రిగేడ్ ఆఫీసుకు అక్కినేని భాస్కరరావు ప్రారంభోత్సవం చేయగా, చమర్తి వెంకటరావు "జై ఆంధ్ర" పతాకాన్ని ఆవిష్కరించారు.

ఎనిమిదివేల మంది హాజరైన సభకు శ్రీ పిడికిటి మూర్తిరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పిన్నమనేని కోటేశ్వరరావు, అక్కినేని భాస్కరరావు, చమర్తి వెంకట్రావు, పాలడుగు వెంకట్రావు, పి. పి. యస్. రామకృష్ణారావు, ఆలపాటి శివాజి, డాక్టరు సరోజిని రామారావు, శ్రీమతి వి. కోటేశ్వరమ్మ, శ్రీమతి రాజేశ్వరమ్మ ప్రత్యేకాంధ్ర ఉద్యమం గురించి ప్రసంగించారు. సభకు ప్రముఖ సినీ దర్శకులు శ్రీ లక్ష్మీ దీపక్ హాజరై చిత్రీకరణ చేశారు.

ఈ సందర్భముగా గుణదల కొత్త బ్రిడ్జి వద్దగల కేంద్రానికి కాకాని సెంటరు అని పేరు పెట్టారు.

కాకాని బ్రిగేడ్‌కు శ్రీయుతులు ఎన్. బుచ్చిబాబు అధ్యక్షులు, యస్. ప్రసాద్ ఉపాధ్యక్షులు, టి. సాయిబాబు కార్యదర్శి, ఎన్. ఉమామహేశ్వరరావు సహాయ కార్యదర్శి, సి. హెచ్. రాంబాబు కోశాధికారిగా ఎన్నికయ్యారు.

—:o:—

పొందూరులో కాల్పులు: బొడ్డేపల్లి ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 20: పొందూరులో జరిగిన పోలీసు కాల్పులపై తీవ్ర నిరసన తెలుపుతూ పార్లమెంటు సభ్యుడు శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు ఒక ప్రకటన చేశారు. పోలీసులు కాల్పులు జరుపవలసిన అవసరం ఏర్పడలేదని ఆ ప్రాంతంలో పర్యటించి తాము స్పష్టంగా గ్రహించామని కూడ ఆయన అన్నారు. తుప్పాకి గుండ్లు, వీపులపై తగిలిన గుర్తులు కన్పించాయనీ కూడ ఆయన చెప్పారు. కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని కూడ ఆయన కోరారు. కాల్పులు జరిపిన ప్రాంతంలో శ్రీ రాజగోపాలరావుతోపాటు శ్రీ ఇప్పిలి జోగారాజు, శ్రీ సిగిరెడ్డి అప్పారావు కూడా పర్యటించారు.

—:o:—

విజయవాడ ఆంధ్రసేన కార్యవర్గం

విజయవాడ, ఫిబ్రవరి 20 : విజయవాడ పట్టణంలోని ఆంధ్రసేన, శాఖల ప్రతినిధులు, ఆంధ్రసేన బకింగ్‌హాంపేటలో గల ఆంధ్రసేన కార్యాలయంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు : శ్రీ కొల్లి రాఘవేంద్రరావు, ఉపాధ్యక్షులు : శ్రీ యస్. ఆర్. శివాజి, శ్రీ నెక్కంటి జయప్రకాష్, శ్రీ జె. బాలాజి నాయుడు,

ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. హర్షవర్ధన్, అర్గనైజింగు కార్యదర్శి: శ్రీ నిమ్మగడ్డ సుబ్బారావు, సహాయ కార్యదర్శులు : శ్రీ యస్. ప్రసాద్, శ్రీ కె. ఎన్. రంగారావు, శ్రీ కె. సురేంద్ర, కోశాధికారి: కె.యస్. యల్లంరాజు.

చీరాలలో ఉద్రిక్త వాతావరణం: కాల్పుల ప్రమాదం నివారణ

(స్వకీయ విలేఖరి)

చీరాల, ఫిబ్రవరి 20 : నిన్న సాయంకాలం చీరాల పోలీసు స్టేషన్‌వద్ద పికెటింగు జరపటానికి వచ్చిన ప్రదర్శనకారులు బార్డరు సెక్యూరిటీలమధ్య ఘర్షణ జరిగింది. బి. యస్. యస్. వారు తుపాకులు దూశారు. ప్రజలు వారిని చుట్టుముట్టారు. ఈ ఉద్రిక్తతను స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వై. రామస్వామి తాలూకా కార్యావరణ సమితి అధ్యక్షులు శ్రీ వై. ఆర్. కె. రెడ్డి, విద్యార్థి నాయకులు శ్రీ బి. జె. అగస్టీన్ అతికష్టంమీద వారించారు.

బి. యస్. యస్. దుడుకుతనాన్ని విచారిస్తానని డి. ఆర్. ఒ. శ్రీ మోహనకందా హామీ ఇచ్చారు. శాంతియుతంగా పికెటింగ్ జరుపుతున్న శ్రీ భాన్‌ను బి. యస్. యస్. అతను బొంగరం కొట్టాడని, అందువలన ఉద్రిక్తత పెరిగిందని పోలీసు ఇన్‌స్పెక్టరు కలుగ చేసుకున్నా వినకుండా బి. యస్. ఎస్. వారు లాఠీప్రయోగించి తపాకు దూసారని శ్రీ వై. ఆర్. కె. రెడ్డి తెలియచేశారు.

ప్రదర్శనకారులలో ఒకరు ఇనుపకడ్డీని పోలీసువారి మీదకు విసరగా వారు లాఠీ ప్రయోగించారని అందువలన ఉద్రిక్తత ఏర్పడిందని సర్కిల్ ఇన్‌స్పెక్టరు తెలియచేశారు.

ఉద్యమకారులలో చేరి ఒక కమ్యూనిస్టు నాయకుడు ప్రదర్శనకారులను శ్రీమతి ఇందిరాగాంధి పటము తీసివేయమని పోలీసుల మీద రాళ్లు రువ్వమని ప్రోత్సాహపరుస్తున్నారని, కేవలం ఘర్షణపెంచి పోలీసు కాల్పుల దాకా తీసుకురావటానికి ప్రయత్నించారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

200మంది స్త్రీలతోసహా వంతులవారిగా పోలీసు స్టేషన్ వద్ద పికిటింగు జరిపారు. పోలీసు స్టేషన్‌మీద జై ఆంధ్ర పతాకాలు ఎగురవేశారు. ఆంధ్రసేన సభ్యులు పాత చీరాల యువజన నాయకులు, సంఘర్షణసమితి తాలూకా కార్యావరణ సమితి సభ్యులు విరివిగా పాల్గొన్నారు.

ఆంధ్రరత్న విగ్రహంవద్ద నాన్‌గజిటెడ్ ఉద్యోగులు రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు. ఐ. ఎల్. టి. డి. కంపెనీ సిబ్బంది కూడా మధ్యాహ్నం నుండి బంద్‌లో పాల్గొన్నారు.

చీరాల ఆంధ్రసేన ఆధ్వర్యంలో గొప్ప బహిరంగసభ సాయంత్రం జరిగింది. చీరాల ఆంధ్రసేన అధ్యక్షులు శ్రీ జె. దుర్గాప్రసాదుబాబు అధ్యక్షత వహించారు.

ప్రతిపక్షాలలో కూర్చుంటామని చెప్పి ఢిల్లీ వెళ్లిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు వారి నిర్ణయాన్ని వాయిదా వేసుకొని ఉద్యమకారులను ఆంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారని చీరాల ఆంధ్రసేన సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎస్. రాజు అన్నారు.

ఆంధ్ర సమస్యను బజారులో పరిష్కారం చేసుకోవలసిన పరిస్థితులు శ్రీమతి ఇందిరా గాంధి కల్పించిందని శ్రీ ఎస్. రాజగోపాలరావు ఆరోపించారు.

ఆంధ్రసేన కేంద్ర కోశాధికారి శ్రీ గరికి పాటి రామమూర్తి, శ్రీమతి ఇందిరాగాంధి ఆంధ్ర ప్రాంతంలో పర్యటించాలన్నారు.

ఆంధ్రసేన సలహాదారు శ్రీ పిచ్చయ్య నాయుడు మాట్లాడుతూ ప్రధాన మంత్రికి ఆంధ్రులమీద అభిమానం లేదన్నారు. ఈ ఉద్యమాన్ని పార్టీ లేక స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవద్దని కాంగ్రెసు నాయకులకు హెచ్చరికచేస్తూ రైలుపట్టాలమీద ఏ బండి నడవకుండా చేయాలన్నారు. కాజీపేట స్టేషన్ ఆక్రమించుకొని ఉత్తర దక్షిణ భారతాలకు సంబంధం లేకుండా చేయమని తెలంగాణా ఆందోళన కారులకు విజ్ఞప్తిచేశారు.

ప్రధాని పంచసూత్ర పథకం ఆంధ్రులకు సవాలయినదని, ఆత్మాభిమానంగల ఆంధ్రులు ఉద్యమాన్ని చేపట్టవలసి వచ్చిందని కృష్ణాజిల్లా ఆంధ్రసేన నాయకులు శ్రీ సుంకర మురళీధరరావు అన్నారు.

శ్రీ వై. ఆర్. కె. రెడ్డి, కు మా రి సి హెచ్. [illegible] తెలియచేశారు.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం

రాజకీయ నాయకుల వైఖరిపై విద్యార్థుల నిశిత విమర్శ

(స్వకీయ. విలేఖరి)

చీరాల, ఫిబ్రవరి 20 : ఇచ్చట మొన్న ప్రకాశంజిల్లా విద్యార్థి కార్యావరణ సమితి ఏర్పాటుచేసిన గొప్ప బహిరంగసభలో విద్యార్థి నాయకులు రాజకీయ నాయకులను తీవ్రంగా హెచ్చరించారు.

విద్యార్థి నాయకులు శ్రీ బి. అశోక్ కుమార్ అధ్యక్షత వహించి మాజీ మంత్రులు ఏ పరిస్థితులలో ఉద్యమంలో చేరింది తెలియచేశారు.

మాజీ మంత్రులు ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ఇంకా తటపటాయింపు చూపుతూనే వున్నారు. అందువలన విద్యార్థులు ఆవసరమయితే సాయుధ విప్లవానికి తయారు కావలసిందని విద్యార్థి సంయుక్త కార్యావరణ కమిటీ కార్యదర్శి శ్రీ వి. జె. శశిధరరెడ్డి హెచ్చరించారు.

శ్రీ వెంకటేశ్వర ఆంధ్రయూనివర్శిటీల విద్యార్థి కార్యావరణ కమిటీ కార్యదర్శి శ్రీ ఎన్. ఎన్. రామారావు మాట్లాడుతూ ఇలా అన్నారు. "బెంగాల్‌లోని ప్రజలను రక్షించి "మానవతాకారుణ్య" బిరుదునుపొందిన ప్రధానమంత్రి ఈరోజు రక్తదాహంతో కేంద్రరిజర్వుదళాలను, మిలటరీనుపంపి ఆంధ్ర ఉద్యమకారులను అనవసరంగా బలి తీసుకొంటున్నది. రెండుప్రాంతాలవారు విడిపోతామంటే లెక్కచేయకుండా వింతదోరణిని ప్రదర్శించి సర్వనియంతగా వ్యవహరిస్తున్నది ప్రధానమంత్రి. మనరాజకీయనాయకులు సంగతి సందర్భం తెలియకుండా ప్రవర్తిస్తుంటే, విద్యార్థులు ఎన్.జి.వో.లు. జి. వో. లు విజ్ఞత ప్రదర్శించి ఈ ఉద్యమాన్ని ఇంతకాలం నడిపారు. విజయవాడ వారు ఆర్. టి. పి. బస్సులను నిలువదం చేయాలనటం పేదప్రజలకు ఆఘాతం కాగలదు. అందువలన వారికి గాని, పుగాకు పరిశ్రమకు గాని ఆహారవంపిణీ సంస్థకు గాని, ఇబ్బంది కలుగచేయకూడదని భావించాం.

రాజకీయ నాయకులు ప్రస్తుతఉద్యమాన్ని నడుపుతున్నామని నాయకత్వం వహిస్తున్నామని వ్యవహరించటం పొరపాటని విద్యార్థి సంయుక్త కార్యావరణ ఉపాధ్యక్షులు శ్రీ వి.వి. రామిరెడ్డి తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వర ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థి కార్యావరణకమిటీ అధ్యక్షులు ఇలా అన్నారు : మొన్న కారంచేడులో సంయుక్త కార్యావరణ సమావేశంలో రాజకీయ నాయకులు ఒక పార్టీ వారు మరొకరిని దుయ్యపట్టడం, వారి స్వంత డబ్బా కొట్టుకోటం చాల విడ్డూరంగా వుంది. అందుకని విద్యార్థులు, నాన్‌గజిటెడ్ ఉద్యోగులు వారికి అట్టి వేటం ఇచ్చాము. మేమే నాయకత్వం వహిస్తాం. ఇండోనేషియాలో ఫ్రెంచులో విప్లవానికి కారకులు పాకిస్తాన్ సర్వనియంత శ్రీ ఆయూబ్‌ఖాన్‌ను దించటానికి కారకులు విద్యార్థులేనని మరువరాదు. మేము ప్రధాన మంత్రివెప్పే అభివృద్ధి కార్యక్రమాలు సమర్థిస్తున్నాం. ఆమెకు అంతర్జాతీయంగా నాయకురాలు కావటానికి తోడ్పడ్డాం. ఇప్పుడు తన పట్టుదల విడువకపోతే ఆమె పతనానికి మేమే కారకులం కావాలిసి వస్తుంది. ఈ విద్యా సంవత్సరం పోతుందని ప్రలోభపెడుతున్నారు. ఇది ఎవరూ నమ్మవద్దు. ఏరోజు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తారో, ఆరోజే కాలేజీలకు పోతాం. చీరాలలో ఐ. ఎల్. టి. డి. కంపెనీవారు రెండు రోజులలో కంపెనీ ప్రారంభించకపోతే ఆ కంపెనీ చీరాలలో ఇక వుండదు.

మాజీమంత్రులు సమైక్యత భావాన్ని పూర్తిగా విడనాడలేదని, వారు భ్రమలు మానేసి సక్రమమైన కార్యక్రమాన్ని చేపట్టాలని ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థి కార్యావరణ సమితి కార్యదర్శి శ్రీ వై. కుమారరాజా హెచ్చరించారు.

గుంటూరుజిల్లా విద్యార్థి కార్యావరణ సమితి కార్యదర్శి శ్రీ డి. జె. ప్రకాశ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి రాజీనామా బెదిరింపులతో ప్రమేయంలేదని మాకు కావలసింది ప్రత్యేకాంధ్రరాష్ట్రమని అది వచ్చేదాక పోరాటం సాగుతుందని తెలియచేశారు.

ముగ్గురు మంత్రులు ఢిల్లీ వారి స్వంత బాధ్యతమీదపోతే ప్రతికలు మొదటిపేజీలో లాటికాయంత అక్షరాలతో వేసాయని విద్యార్థుల సదస్సులు వారి కార్యకలాపాలలోఎచ్చటో కొద్దిగా ప్రచురిస్తున్నాయి.

శ్రీ సలగల రాజశేఖరరావు దొంగ మార్కెటులో కిరసనాయిలు అమ్మేవారిని, విపరీతమైన ధరలకు నిత్యావసర వస్తులు అమ్మేవారిని తీవ్ర పరిణామాలకు గురికావలసి వస్తుందని కూడా హెచ్చరించారు.

ఒంగోలు విద్యార్థి నాయకులు శ్రీ తోట వెంకట్రావు మాట్లాడుతూ రైలు పట్టాల మీద ఎటువంటి బండి పోకుండా చూడాలన్నారు.

శ్రీ ఎస్. రాజమోహనబాబు వందన సమర్పణ గావించారు.

ఈ సభకు షుమారు 10 వేల మంది విచ్చేశారు. సభకు పూర్వం షుమారు నాలుగు వేలమంది వివిధ వేషాలు వేసుకొని భారత మాత, ఝాన్సీ లక్ష్మిబాయి, శివాజీ, బాలచంద్రుడు, లాల్‌బహదూరుశాస్త్రి" గుర్రాలమీద, రిక్షాలమీద ఊరేగారు. స్థానిక మాజీ మంత్రి శ్రీ వడ్డి నాగేశ్వరరావు బొమ్మను హిందూ ధర్మశాస్త్ర పద్ధతిలో మోసుకపోయి దహనం చేశారు.

ప్రకాశం జిల్లా విద్యార్థి కార్యావరణ సమితి

ఈ రోజు ఉదయంజరిగిన ప్రకాశంజిల్లా విద్యార్థి సదస్సులో (రహస్యంగా జరిగింది) ఈ క్రిందివారితో కార్యావరణ సమితిని ఏర్పాటు చేశారు. అధ్యక్షులు : శ్రీ సలగల రాజశేఖరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పవన్ హమీద్, కార్యదర్శి : శ్రీ వి. రామమోహనరావు, కోశాధికారి : కుమారి టి. కస్తూరి, కన్వీనర్ : శ్రీ ఎ. నాగేశ్వరరావు.

శ్రీ బి. జె. అగస్టిన్ అధ్యక్షత వహించారు. పోలీసు కాల్పులలో మృతిచెందినవారికి సానుభూతి తెలియజేస్తూ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంవచ్చేదాకా ఆందోళన సాగించాలని తీర్మానాలు ఆమోదించారు.

కారంచేడు నిర్ణయాలు

ప్రకాశంజిల్లా శతధి విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 20 : కారంచేడులో సంయుక్త కార్యావరణ సమితి నిర్ణయాలను ప్రజలు అంగీకరించరాదని కోరుతూ, ఆంధ్ర కేంద్ర కార్యావరణ సమితి కార్యదర్శి డాక్టరు ప్రకాశచంద్ర శతధి ఈ దిగువ ప్రకటన చేశారు.

ముక్కోటి ఆంధ్రులు ఒకే ఒక లక్ష్యమైన "ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సిద్ధికై" ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణ్యంగా కనీవినీ ఎరుగని రీతి ఆందోళన కొనసాగిస్తున్నారు. అధికారములోవున్న కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీకి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంతృత్వ, పైశాచిక విధానాల ద్వారా, కాల్పులు లాఠీఛార్జీలద్వారా ప్రజా ఉద్యమాన్ని అణచివేస్తున్నవి. కాంగ్రెస్ పార్టీ, ఈ పైశాచిక దమననీతిని ఖండించి ఆ పార్టీనుండి వైదొలగి ప్రజాందోళనను బలపర్చడం పోయి ప్రజా ఉద్యమంలో గోముఖ వ్యాఘ్రాలవలె దూరి ఈ ప్రజాందోళనను అణగార్చ కుట్రపన్నినవి. కాంగ్రెసువాదులు వ్యక్తిగతంగా కొందరు ఉద్యమంలో కృషిచేస్తున్నా— పార్టీగా ఈ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయజూస్తున్నది. దాని ఫలితమే కారంచేడులో గతంలో జరిగిన సంయుక్త కార్యావరణ సమితి నిర్ణయాలను కాదని ఢిల్లీకిపోయిన మాజీ మంత్రులుగానీ, సుబ్బారెడ్డిగారుగాని రాలేదు. రారని అంతకు రెండురోజుల క్రితమే నాకు తెలుసు. సభ్యులకు చెప్పాను కూడా. వారు రానందున ఏ తీర్మానాలు చేయరాదని చెప్పాను. సభ్యులాయిదా వేయుమని నాను. ఏమి నిర్ణయాలు చేసినా ప్రజలు గడ్డి పరకకు యిచ్చిన విలువ కూడా ఇయ్యరని చెప్పాను. ఆర్. టి. పి. వాహనాలుగాని, యే ప్రభుత్వ వాహనాలుగాని నడువనీయరాదని, గతంలోచేసిన నిర్ణయాల ప్రకారముగా చేయాలని, సమావేశంకు ముందు చేసినవి. మార్చరాదని చెప్పాను. కాని ముందే కాంగ్రెసువాదులు పన్నిన పన్నాగాలు ననుసరించి, ప్రజా ఉద్యమాన్ని తప్పుగా అంచనావేసి, దాన్ని భగ్నం చేయ కొన్ని తీర్మానాలు చేశారు. అవి నేను అంగీకరించనన్నాను. ప్రజలు అంగీకరించరని అంగీకరించరాదు చెప్పాను. ఈ నిర్ణయాలు ప్రజా ఉద్యమమును భగ్నంచేసే పన్నాగమని మనని చేయుమన్నాను. ప్రజానీకం చేసిన త్యాగం, చిందించిన రక్తం, అర్పించిన ప్రాణాలను పరగణన చేయక, వాటిని వమ్ముచేసే కుటిల పన్నాగమే కారంచేడు సమావేశ తీర్మానములని మనని చేయుచున్నను. ఆర్. టి. సి. బస్సులు, మరే ప్రభుత్వ వాహనములు, రైళ్లతోబాటు తిరుగనీయకుండా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఆంధ్రలో స్తంభింప బడుటకు వలయు చర్యలన్నీ గైకొనాలి. ఆవసరమగ యే చర్యల్యనైనా పరిస్థితుల కనుగుణంగా అనుసరించాలని ప్రజలను, కార్యకర్తలను అభ్యర్థించుచున్నాను.

పాలకొల్లులో కాగడాల ఊరేగింపు

పాలకొల్లు, ఫిబ్రవరి 20: ఇక్కడ 16వ తేదీన ఆంధ్రసేన, పట్టణ కార్యావరణసమితి ఆధ్వర్యాన 500 మందితో పెద్ద కాగడాల వూరేగింపు జరిగింది.

144వ సెక్షన్

పాలకొల్లులో 16 నుండి 144వ సెక్షన్ అమలు జరుపుతూ అధికారులు ప్రకటించారు.

జిన్నూరు ప్రజల ఊరేగింపు

జిన్నూరు గ్రామ ప్రజలు తమ గ్రామం నుండి పాలకొల్లు వరకు జై ఆంధ్ర నినాదాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని కోరుతూ పెద్ద వూరేగింపు జరిపారు. ఈ వూరేగింపు ఆంధ్రసేన ఆధ్వర్యాన జరిగింది.

ఈ సమీపంలోని యలమంచి, చించినాడ గ్రామం ప్రజలు ప్రత్యేక ఆంధ్ర కావాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

గుడివాడలో ఆంధ్ర విద్యార్థి యువసేన

గుడివాడ, ఫిబ్రవరి 20 : గుడివాడలో శ్రీ కటారి సత్యనారాయణ (శాసనసభ్యుడు) శ్రీ తాడంకి పురుషోత్తం, శ్రీ బ్రహ్మానందం ఆధ్వర్యమున "ఆంధ్ర విద్యార్థి యువసేన" ఈ క్రింది సభ్యులతో ఏర్పడినది:

గౌ. అధ్యక్షుడు ఎల్. నాగభూషణం, అధ్యక్షుడు జి. బి. వి. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు వి. బసవశంకర ప్రసాద్, కార్యదర్శి కె. రేపు బాబు, కోశాధికారి కె. మురళి రాజ.

శ్రీ కటారి సత్యనారాయణ జండా ప్రతిష్ట చేశారు.

గౌరవ అధ్యక్షులు : లింగం నాగభూషణం, జి. జనార్దనరావు, ఆంజనేయప్రసాద్ ప్రత్యేకాంధ్రను గుర్తించకపోతే ఇదే దక్షిణభారత దేశంకోసం పోరాడుతామని ఒక సంయుక్త ప్రకటన చేశారు.

కరపత్రములు పంచుతున్నమహిళలపై దౌర్జన్యం

విజయవాడ, ఫిబ్రవరి 20 : విజయవాడ లబ్బీపేటలోని "యునైటెడ్ స్టూడెంట్సు"కు చెందిన మహిళలు కొందరు 18 తేదీ ఉదయం బస్‌స్టాండువద్ద కరపత్రాలు పంచుతుండగా వారిపై ఏ కారణం లేకుండా, ఎటువంటి హెచ్చరిక చేయకుండా స్థానిక మహిళా పోలీసులు శ్రీ మహిళలపై లాఠీఛార్జీ జరిపి, కొట్టి, అమానుషంగా ప్రవర్తించి, వారివద్దనున్న గొలుసులు, వాచీలు, చెవులరింగులు అపహరించారని మహిళా పోలీసులకు తోడుగా వెళ్లిన మగపోలీసులు కూడా ఆడవారనే విచక్షణ లేకుండా వారు కూడా లాఠీఛార్జీ జరిపి వారిని బలవంతంగా చేతులపై లారీలో వేసుకొని అరెస్టుచేసి తీసుకువెళ్లారని నేతాజీ ఫ్రెండ్స్ సొసైటీ కార్యదర్శి శ్రీ పి. రవిచందర్ తెలుపుతున్నారు.

ఈ విధమైన పోలీసుల అమానుష ప్రవర్తనను నేతాజీ ఫ్రెండ్స్ సొసైటీ సెక్రటరీ శ్రీ పి. రవిచందర్, వైస్ ప్రెసిడెంటు శ

ప్రతిపక్షాల ప్రవర్తన బాధ్యతారహితం

రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణను ఖండిస్తూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించడం "బాధ్యతారహితమైన" చర్య అని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ తన్నిగా అభిప్రాయపడింది.

శాంతియుతమైన సామాజిక మార్పు తీసుకువచ్చేటందుకు దేశం బహుముఖాల కృషిని అడ్డగించటానికి ఎంతమాత్రం సాధ్యంకాని విధానాలు కార్యక్రమాలకు పార్టీలు సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా మూటకట్టాయని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ తరపున జరిగిన ఒక ప్రకటనలో ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు ఎన్. కె. శర్మ, ఎం. ఎల్. గాడ్గిల్ తెల్పారు.

కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా "ఒక కొత్త అవకాశవాద కూటమి" ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నవని అభిప్రాయపడుతూ, జాతీయ లక్ష్యాలకు ముప్పు కలగించడానికి దేశంలోనూ విదేశాలలోనూ కూడా కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రధానమంత్రికి, భారత జాతీయ కాంగ్రెసుకు అండగా నిలువ వలసిందని ప్రజానీకానికి ఈ ప్రకటన విజ్ఞప్తి చేసింది.

"పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగాన్ని కొన్ని ప్రతిపక్షాలు బహిష్కరించాయి. ఇలాంటి నిరసన ప్రదర్శనల తంతు గతంలో చూసినదే. అయితే రాష్ట్రపతి ప్రసంగంలో ఉన్నన్ని మన్యే అంశాలపై ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చేందుకు ప్రస్తుతం జరిగిన ప్రయత్నానికి మరింత లోతైన అర్థంవున్నది. తమ ప్రవర్తనను సమర్థించుకుంటూ ప్రతిపక్షాల ప్రతినిధి చేసిన వాదం నిస్సారమైనదిగా వున్నది. రాష్ట్రపతి ప్రసంగంపై పార్లమెంటు ఉభయ సభల లోనూ సుదీర్ఘమైన చర్చకు అవకాశం ఇవ్వడం ఈ దేశం సంప్రదాయమన్న విషయం అందరికీ తెలిసిందే. అందువల్ల గత్యంతరంలేక తాము రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరిస్తున్నామని ప్రతిపక్షాల ప్రతినిధి వాదించడం ఎంతమాత్రం నమ్మదగినదిగా లేదు. రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలను సైతం ప్రస్తావించేందుకు ఆయనకు ఉన్నప్పుడు ఆయన ప్రసంగంలోని వివరాలు నెల్లడించకపోవడం ఈ ప్రతిపక్షాల సంయుక్త సమావేశాన్ని బహిష్కరించడంతో బాధ్యతా రహితమయిన నాటి ప్రవర్తన ఒక కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పింది. అని ఆ ప్రకటన వివరించింది.

సి. పి. ఐ. ఖండన

పునరుజ్జీవితం పొందిన మహత్తర కూటమి దానితో కొత్తగా చేతులు కలిపిన సి. పి. ఎం. నిన్న పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాయనీ పార్లమెంటు కమ్యూనిస్టు పార్టీ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కీలక పరిశ్రమల జాతీయీకరణ, కనీస తాల గరిష్ఠ పరిమితి, భూమిలేని పేదలకు మిగులు భూమి పంపిణీ, ఆహారధాన్యాలతోకు వ్యాపారంజాతీయీకరణఇంటిఅభ్యుదయవిధానాలకు వ్యతిరేకంగా మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు ఒక గుంపుగా ఏర్పడినవనీ, కార్మిక వర్గం పట్ల శత్రుభావంచూపే ఈ శక్తులతో సి.పి.ఎం. చేతులు కలపడం వింతగా ఉన్నదనీ సి.పి.ఐ. పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశానంతరం వెలువడిన ఈ ప్రకటన వివరించింది.

ఇండిపెండెంటు సభ్యుని విమర్శ

రాష్ట్రపతి ప్రసంగాన్ని ప్రతిపక్షాలు నిన్న బహిష్కరించడం "కేవలం ప్రజాస్వామ్య విరుద్ధమైనదే"అనిలోక్‌సభఇండిపెండెంట్ సభ్యుడు శ్రీషిబ్బన్‌లాల్‌సక్సేనా విమర్శించారు.

"కొన్ని ప్రతిపక్షాల వ్యవహారించిన తీరు చాలా చెడ్డ సంప్రదాయాలను సృష్టిస్తున్నది. ప్రభుత్వంలో కల విభేదాలను సభలో చర్చల ద్వారా పరిష్కరించకోనవచ్చును గాని రాజ్యాధినేత పట్ల అగౌరవం చూపడం ద్వారా కాదు" అని కూడా ఆయన అన్నారు.

విజయవాడలో ప్రముఖుల అరెస్టు

1 వ పేజీ తరువాయి

ఎక్కించటానికి 20 మంది దాకా ఉన్న ఆడ పోలీసులు "దెయ్యమేసుకున్నారని" కొంతతడవు ఉభయ సత్యాల సమ్య పోరాటం జరిగింది. ఈ పిట్టగూటిలో 16 మంది సత్యాగ్రహులు గాయాలైనాయని ఒక కార్యకర్త చెప్పారు.

యూనివర్సిటీలు గల నిశిక్షుతులైన ఆడ పోలీసులూనూ లాఠీలతో అత్యవసరంగా పోలీసులుగా నియమించిన స్థానిక స్త్రీలను కూడా నేడు లాఠీలు యిచ్చినందుకు సత్యాగ్రహులపై దుర్వినియోగం కొంచెమెక్కువ మోతాదులో అయిందని వృద్ధ మహిళ ఒకరు ఆరోపించారు. పుర్వణాలో నిలుచుగురు ఆడపోలీసులకు కూడా 'గీరుకున్న' గాయాలు అయినాయి.

జట్లు జట్లుగా అరెస్టు అయిన పికెటర్‌లలో చాలా మంది యువతులు ముఖ్యంగా 'పాలిటెక్నిక్' కళాశాల భవనంలో ఉంచబడినారు తమపై ఆడపోలీసులేగాదు ఒక వృద్ధ పురుగ పోలీసు కూడాదుర్వన్యం చేశారనిఫిర్యాదు చేశారు. సాగరి అనే ఒ మ్మా ఠ్ఠ, నగినా అనే మరొక బాలిక తమలో ఒకరిగడియారం ఒకరి చెవి "ముత్యాలు" పోయాయని ఫిర్యాదు చేశారు.

మహిళా సత్యాగ్రహులకు పోలీసు మహిళలకు మధ్య లూ "బాహాబాహీ" పోరాటం జరగటం యిదే దేవిపద్ద పోలీసు కంట్రోలు రూమ్ ఎదుట యిది రెండవసారి." దుర్వినియోగ ప్రయోగానబడ్డాయన్న ఆరోపణలు పరస్పరం వినవచ్చాయి.

అరెస్టయినవారి సంఖ్య అధికారికంగా ఇంత మంది అన్నది తెలియదుగాని, 5 జట్లుగా, తీసుకు పోబడినవారు 150 మంది దాకా ఉంటారు. వీరిలో స్త్రీలు ఎక్కువగాయాలు తగిలినది ఎక్కువగా వారికే!

వ్యాయవాదుల ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ "మేమంతా గేటుకు అడ్డంగా పడుకుని ఉండగా పోలీసు ఉన్నతాధికారి ఒకరు తన క్రింది ఉద్యోగితో మా మీదుగా నడిచివెళ్లారు. మమ్మల్ని అమానుషం ఎత్తి లారీలో వేశారు" అని చెప్పారు.

తొలుత ఇద్దరు వైద్యులకు అనుమతి

నేడు పోలీసు స్టేషన్‌లో గల యిరువురు వైద్యులకు కొంతతడవు ఉచిత వైద్యశాలకు పోయి రావటానికి పోలీసులు అనుమతిఇచ్చారు. దానితో ఉచిత వైద్యశాలను తిరిగి పోలీసు "టానా' నుంచి వైద్యుల భవనానికి తరలించారు.

మధ్యాహ్నం వీరందరినీ పోలీసులు వదిలివేశారు.

నేడు సత్యాగ్రహులను మూడవ, వాల్గవ, పాలిటెక్నిక్ కళాశాలలో నిర్బంధించారు. పాలిటెక్నిక్‌లో 31 మంది బాలికలను చాలా హీనమైన స్థితిలో ఉంచారని సత్యాగ్రహులలో ఒకరు ఆరోపించారు.

సత్యాగ్రహంలో పాల్గొన్న సంస్థలు:— న్యాయవాదుల సంఘం, వైద్యుల సంఘం, ఆంధ్ర ప్రజాసంఘం, ఆంధ్ర ప్రజా వాహిని మహిళా విభాగం, యువజన సమాఖ్య మహిళా విభాగం, కృష్ణ లంక మహిళామండలి, స్వతంత్ర సెనటవున్ ఏక్షన్ కమిటీకి చెందిన ముగ్గురు, వైద్య విద్యార్థులు, ఇంజనీరింగ్ విద్యార్థులు మొదలైన యితర సంస్థలు నేడు చాలా క్లిష్ట పరిస్థితుల్లో పికెటింగ్‌చేశారు. పోలీస్ నేటి మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఈ బస్ డిపో ప్రాంతమంతా 'పలయం' కట్టేశారు. ఆటు ఎవ్వరినీ పోనివ్వలేదు.

అరెస్టయిన ప్రముఖులు

డాక్టర్లు: ఉప్పలపాటి వెంకటరత్నం (ఐ. ఎం. ఏ ప్రెసిడెంటు) నోరి లక్ష్మీకాంతశాస్త్రి (రాష్ట్ర వైద్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనవారు) కె. కె. సత్యనారాయణ (ఉచిత వైద్యశాల సర్వేక్షకులు) పి. కె. మోహనరావు (ఐ. ఎం. ఏ కోశాధికారి) ఎస్. సుబ్బారావు, షెక్ హుస్సయిన్ టి. వి. వి. జి. కృష్ణమూర్తి న్యాయవాదులు శ్రీయుతుల ఎస్. వెంకటేశ్వరరావు, ఏ. ఎస్. రామారావు కె. శివరామయ్య పి. వి. ఎస్. రామకృష్ణ (జిల్లా సంఘం ఉపాధ్యక్షులు) ఏ. వి. కృష్ణమాచారి, పి. రామచంద్ర కశ్యప, దాసు ఆవిష్పద్దుడు, ఎస్. ఏ. సుబ్బారావు, ఐ. మల్లిఖార్జునరావు, గొట్టిపాటి మురళీమోహన్ (ఏక్షన్ కమిటీ కార్యదర్శి) ఎస్. సత్యనారాయణ, కె. వి. జి. కృష్ణమూర్తి పి. వి. కృష్ణారావు, దోర్బల రాధాకృష్ణమూర్తి మెడికోస్ 17 మంది. వారిలో విద్యార్థినులు 6 గురు ఇంజనీరింగ్ విద్యార్థులు 5 గురు.

హైదరాబాద్‌కు ఆర్. టి. సి. బస్‌లు

ఛిధి యిలా ఉండగా నేడు జిల్లాలోని ఆరు డిపోలలోను బస్సులు 75 శాతం పైబడి తిరుగాడారు. డివిజనల్ కంట్రోలర్ శ్రీ బి. బి. కృష్ణయ్య ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ నేటి మధ్యాహ్నం మూడు గంటల తరువాత నాలుగు బస్సులను హైదరాబాద్‌కు కూడా నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

కృష్ణా జిల్లాలో ఒక్క మచిలీపట్నంలో మాత్రం స్వల్ప ఆటంకం కలిగింది తొలి తతిమ్మా చోట్ల మామూలు 220 బస్సులకు నేటి మధ్యాహ్నానికి 160 బస్‌లు కదిలాయి అని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సుమారు 35 రోజుల తర్వాత నేడే మొదటి సారిగా బస్ సర్వీసులు పునరుద్ధరించ బడినట్లయింది.

———— ంగం ————

ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధంలో వున్న [illegible] విడుదల చేయడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయం ఉత్తర్వు చేసింది.

పార్లమెంటులో శ్రీ చవాన్ హామీ

3వ వేతన సంఘం నివేదిక అమలులో జాప్యం వుండదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: మూడవ వేతనసంఘం సిఫారసులను అమలుపరచడంలో ఆలస్యం చేయబోమని పార్లమెంటు ఉభయ సభలలోను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు హామీ ఇచ్చారు.

ఈ నివేదిక మార్చి 31లోగా ప్రభుత్వానికి అందగలదని ఆయన ప్రకటించారు. లోక్‌సభలో సావధాన తీర్మానాలపై ప్రకటన అనంతరం సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానాలు చెప్పారు.

రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: మూడవ వేతన సంఘం తుది నివేదిక మార్చి 31 నాటికి ప్రభుత్వానికి అందగలదని నేడు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ హామీ ఇచ్చారు.

ఈ నివేదిక చేతికి వచ్చిన తర్వాత దాన్ని ప్రభుత్వం పరిశీలించేవరకు ఉద్యోగులకు తాత్కాలిక సహాయం మళ్లీ ఇచ్చే ప్రశ్న లేదని ఆయన ప్రకటించారు.

శ్రీ ఎస్. జి. గోరే మరికొంతమంది అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ నివేదికను ప్రభుత్వం పరిశీలించడానికి కొంత కాలం పట్టగలదని మూడవ వేతనసంఘం సిఫారసులపై ప్రభుత్వ నిర్ణయం ప్రకటించడానికి తాను కాలపరిమితి ఇప్పుడు చెప్పలేనని అన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల సవరణకు ఈ సంఘం నియమించబడింది.

కేంద్ర వేతనసంఘం సిఫారసుల పద్ధతిలో రాష్ట్రాలు కూడా తమ ఉద్యోగుల జీతనాతాలను సవరించేందుకు కేంద్రం సహాయం చేయాలని శ్రీ ఎస్. ఎస్. సన్యాల్ చేసిన సూచనను శ్రీ చవాన్ తిరస్కరించారు.

మూడవ వేతన సంఘం నివేదిక అందడంలో ఆలస్యమవుతున్నందుకు కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఆందోళన చేస్తున్నారని, జీవన వ్యయం పెరిగినందున ప్రస్తుతానికి తాత్కాలిక సహాయం పెంచుతారాని శ్రీ గోరే అడిగారు.

పన్నెసలాఖరులోగా నివేదిక రానున్నందున ఇప్పట్లో తాత్కాలికసహాయం పెంచే ప్రసక్తి లేదని శ్రీ చవాన్ బదులు చెప్పారు.

మూడవ వేతనసంఘం అధ్యక్షుడు వ్యాధి గ్రస్తుడై విశ్రాంతి పొందారని ఆందుచేత, గత డిసెంబరునాటికి నివేదిక తయారు చేయడం సాధ్యం కాలేదని ప్రభుత్వం పరిగణించిందని ప్రస్తుతానికి తాత్కాలిక సహాయం పెంచుతారాని శ్రీ గోరే అడిగారు.

పన్నెసలాఖరులోగా నివేదిక రానున్నందున ఇప్పట్లో తాత్కాలికసహాయం పెంచే ప్రసక్తి లేదని శ్రీ చవాన్ బదులు చెప్పారు.

మూడవ వేతనసంఘం అధ్యక్షుడు వ్యాధి గ్రస్తుడై విశ్రాంతి పొందారని ఆందుచేత, గత డిసెంబరునాటికి నివేదిక తయారు చేయడం సాధ్యం కాలేదని ప్రభుత్వం పరిగణించిందని ప్రస్తుతానికి తాత్కాలిక సహాయం పెంచుతారాని శ్రీ గోరే అడిగారు.

పన్నెసలాఖరులోగా నివేదిక రానున్నందున ఇప్పట్లో తాత్కాలికసహాయం పెంచే ప్రసక్తి లేదని శ్రీ చవాన్ బదులు చెప్పారు.

మూడవ వేతనసంఘం నివేదిక రావడం ఆలస్యమైనదని శ్రీ ఒ. పి. త్యాగి అడిగారు.

ఇలాంటి ఆరోపణలను తాను నిలకడిస్తున్నానని ఆర్థిక మంత్రి సమాధానం చెప్పారు.

బందరులో బంద్

మచిలీపట్నం, ఫిబ్రవరి 20: అయ్యగారి కార్యాచరణకు నిరసనగా పిలుపునిచ్చిన నిన్న ఇక్కడ జరిగిన బందులో అనేకమంది, కాఫీ, భోజన హోటళ్లు మూసివేశారు. సినీబస్సులు కూడా పాల్గొన్నవి. బంద్ పూర్తిగా విజయవంతమైంది.

ఉదయం 6 గంటల నుండి రాబర్ట్‌సన్ పేటలో పోలీసుస్టేషన్ నుండి ప్రారంభమైన పికెటింగ్ కార్యక్రమంలో మధ్యాహ్నం 12 గంటలవరకు 110 మంది మహిళలు సహా 526 మందిని పోలీసులు అరెస్టుచేశారు. సాయంకాలానికి ఈసంఖ్య 1200 పైగా అయింది. అరెస్టయినవారిలో పోలీసుస్టేషన్‌పై జైఆంధ్రనినాదాన్ని అవిష్కరించినవారు కూడా ఉన్నారు. కృష్ణాజిల్లా ఆంధ్ర ప్రజా పరిషత్ అధ్యక్షుడు వడ్డి రంగారావు, ఎం. ఎల్. సి. కొల్లూరి కోటేశ్వరరావు, న్యాయవాదుల సంఘ కార్యదర్శి వై. సుబ్బారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయుడు నాగేశ్వరరావు, ఆంధ్రసేవ కార్యదర్శి తాయన జనవేశ్వరరావు మహిళలో శ్రీమతులు దాసి పద్మ, లతా సుబ్బారావు, వేలూరి శారదాదేవి, వి. కనూతిబాయి కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు.

ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థికార్యాచరణసమితి, ఆంధ్ర ముక్తివాహిని, ఆంధ్ర లేక పోయారని ఈ సంఘం ఎంతో సమాచారాన్ని పరిశీలించవలసి వుంటుందని, వారి ఇబ్బందులను సమం అర్థం చేసుకోవాలని ఆర్థికమంత్రి విమర్శించారు.

రాష్ట్రప్రభుత్వోద్యోగుల వేతనాలసవరణ వల్ల రాష్ట్రంపై ఆర్థికంగా ఏర్పడిన అదనపు భారం నిమిత్త ఆలవన్సెస్ కమిషన్‌ముందు కలదని 1973—74 సంవత్సరానికి సంబంధించి కేంద్ర సహాయం మీరా వుండదని ఈ విషయంలో తాను సభవారిని మెప్పించలేదని శ్రీ చవాన్ తెలిపారు.

1973—74 బడ్జెట్ ఎక్కువ లోటు బడ్జెటుగా వుండడం, భర్తీకు అనుబంధ బడ్జెట్ ద్వారా భర్తీ చేయవచ్చునని భావించడం వల్ల మూడవ వేతన సంఘం నివేదిక రావడం ఆలస్యమైనదని శ్రీ ఒ. పి. త్యాగి అడిగారు.

ఇలాంటి ఆరోపణలను తాను నిలకడిస్తున్నానని ఆర్థిక మంత్రి సమాధానం చెప్పారు.

సేవ వైద్య సంఘం, న్యాయవాదుల సంఘం, ప్రజాపరిషత్, ఆడిటర్ ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఉద్యోగులు, ఎన్.జి.వోలు, సర్కిల్ పేట ప్రజాపరిషత్ మహిళా విభాగం (ఫెడ్స్ అండ్ యూత్ అసోసియేషన్‌వారు పికెటింగ్‌లో ఉన్నారు.

ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉద్యమ నాయకులు సన్నాల వేణుగోపాలరావు, మునగాల జగన్నాథరావు, పేర్ని కృష్ణమూర్తి, వి. వి. కృష్ణారావు, డి. రామకోటి, సుబ్బారావు, పసుపులేటి సత్యనారాయణ, ఎదుగా జగన్నాథరావు, కొనకళ్ల గణపతి ప్రభృతులు వేలాది ప్రజలను ఉద్యమంలో నడిపిస్తున్నారు.

గిత్త పోయినది

ఎత్తు :— సుమారు 4 అడుగులు.
వన్నె :— ఎర్రది.
కొమ్ము :—వీర్రడివున్నది. పైకిరాలేదు.
పుష్టి :— కొద్ది సన్నగోల.
ఆచూకీ తెలిసినవారు దిగువ చిరునామాకు తెలిపిన వారికి తగుబహుమతి ఇవ్వబడును.
ఇట్లు: బొర్రా దశరథరామయ్య, చిక్కవరం పోస్టు, గన్నవరం తాలూకా, కృష్ణా జిల్లా.

వేర్పాటు వైఖరిపై పునరాలోచనలేదు

ఆంధ్ర ప్రజాసంఘ కార్యవర్గం ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 20: ఈ రోజున సదిసుంది సమైక్యవాదులైన ఆంధ్రప్రాంత శాసన సభ్యులు పార్టీలకు అతీతంగా వేర్పాటు వైఖరిని పునరాలోచన చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం ఉద్యమాన్ని ఆగిపోయేటందుకు సమైక్యవాదులుసన్నిహితులని అని ఆంధ్ర ప్రజా సంఘ కార్యవర్గం భావిస్తున్నది. ఇటువంటి సమైక్య వాదుల ప్రకటనల ద్వారా మోసపోకుండా ఆంధ్ర ప్రజలకు ఆంధ్ర ప్రజాసంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

నిర్వాట బంద్‌నుండి హోటళ్లను మినహాయించినప్పటికీ స్వచ్ఛందంగా మూసివేసిన హోటళ్ల యజమానుల సంఘాన్ని ప్రజా సంఘం అభినందించింది.

ఆంధ్రా అంతటా అన్ని ముఖ్యకేంద్రాలలో
ఫిబ్రవరి 21 మ్యాట్నీతో విడుదల

రాజకుమార్ ద్విపాత్రాభినయం
ఢిల్లీ రాజా
(ఈస్ట్‌మన్ కలర్)
మ్యూజిక్ : ఆర్. డి. బర్మన్
శ్రీ వెంకటరమణా రిలీజ్

విజయవంతంగా ప్రదర్శితమవుతున్న
2 వ వారం
విజయవాడ: అప్సర A.C.
లీలాకళ్లా జాకెట్లు నుండి
కత్తిపోట్లు
పెద్దలకు మాత్రమే
A
దర్శకత్వం అక్కినేని కుటుంబరావు
శ్రీ వెంకట రమణా రిలీజ్
COMMANDOS
GOLDEN

అభినందనలు

మన జాతిపిత మహాత్ముని ఆశయానుసారం పల్లెల సమీపంలో వైద్య సౌకర్యాలు యేర్పాటు చేసి ప్రజాసేవ చేయాలన్న మా చిరకాల వాంఛ కనుగుణంగా

15–2–73 తేదీన దివి తాలూకా, అవనిగడ్డలో

'అశ్విని నర్సింగ్ హోమ్'ను

ప్రారంభించటానికి తోడ్పడిన డా. ఎల్. సూర్యనారాయణ, ఎం. ఎస్., గవర్నమెంటు హాస్పిటల్ మాజరిం టెండెంట్, డా. కె. బసవపున్నయ్యగారు, లక్ష్మీ నర్సింగ్‌హోం, గుంటూరు వారికి, మా మీద అభిమానంతో మా ఆశయాన్ని ప్రోత్సహిస్తూ విచ్చేసి తమ ఆశీస్సులనందించిన పెద్దలకు మా కృతజ్ఞతను తెల్పుకుంటున్నాము.

మా ఆశయ సిద్ధికి, ప్రజానీకానికి సేవ చేయగల్గుటకు మా "అశ్విని నర్సింగ్‌హోమ్" అన్ని పరికరాలతోను, ఆధునిక పద్ధతులతోను అమర్చబడినదని వినయపూర్వకముగా మనవి చేసుకుంటున్నాము.

మానవ సేవయే మాధవసేవ. -- సదా మీ ఆదరాభిమానాల నాశించు

డా॥ అట్లూరి రవీంద్రనాథ్ ఠాకూర్,
M. S. (General)

అవనిగడ్డ, 20–2–73. } డా॥ అట్లూరి దుర్గారాణి, B.Sc., B.Ds.
డెంటల్ సర్జన్.

★ ఆహ్వానము ★

చలనచిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, మా శ్రేయోభిలాషులు బంధుమిత్రులు, ప్రేక్షక మహాశయులకు మా ఆహ్వానము.

మేము క్రొత్తగా నిర్మించిన చలనచిత్ర ప్రదర్శనశాల

శ్రీ లక్ష్మీరంగ పిక్చర్ ప్యాలెస్

70 MM (విస్తారమా) కడప

ది 22—2—73 గురువారం సా.గం. 3.31 ని.లకు శ్రీ మునగా వెంకటరంగయ్యశ్రేష్ఠి గారు "రిబ్బన్ కటింగ్", శ్రీమతి మునగాలక్ష్మమ్మగారు 'ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ చేయుదురు. కాని యీసమ్మందిని స్వయంగా ఆహ్వానించలేక (తపాలాసౌకర్యములు సరిగా లేనందున) యిందు మూలముగా ఆహ్వానించుచున్నాము. అందరూ రావలెను. ఇట్లు

కామిశెట్టి వెంకటలక్ష్మీనరసింహులు, బి.ఎస్‌సి.బి.ఎల్,
మునగా రాజామోహన్ రావుశ్రేష్ఠి

అగమనాభిలాషులు :—

మునగా శేషాచలపయ్య శ్రేష్ఠి, వెంకటరంగయ్యశ్రేష్ఠి, హోల్‌సేల్ జవుళి వ్యాపారము. మునగా శేషాచలపయ్యశ్రేష్ఠి, వెంకటరంగయ్యశ్రేష్ఠి రిటైల్ జవుళి వ్యాపారము. మునగా టెక్స్‌టైల్స్, బిగ్ బిగ్ మెట్రోరు డిస్ట్రిబ్యూటర్స్. మునగా చిన్న వెంకటరంగయ్యశ్రేష్ఠి, నరసింహరావుశ్రేష్ఠి, రిటైల్ జవుళి వ్యాపారము. శ్రీ భద్రినారాయణ ఏజన్సీస్, గ్రాడెజు సన్— స్టాకిస్టులు. శ్రీ రామాఆయిల్‌మిల్ లీజెస్, మిల్లర్స్ శ్రీ బాలాజీ ఆయిల్‌కంపెనీ. శ్రీ వెంకటేశ్వర ఆటోసర్వీస్‌స్టేషన్. మరియు శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్, శ్రీ వెంకటేశ్వర లాడ్జి, కడప, మునగా సుబ్బారావు, బి. సి. సిద్ధం.

హైదరాబాద్‌కు ఆర్. టి. సి. బస్‌లు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

MAP/113A/GRSM-11

అతడు సర్వోత్తమోభి స్వభావి

అతడు కళంకమైన పొదుపును ఎన్నడూ విశ్వసించడు.
అతడు చూచినది మంచిదిగా ఎన్నిక చేయుటలో ధీట.
అతడు దాని విలువ చెల్లిస్తాడు కాని, అప్పుడే అతని డబ్బుకు గల విలువ కన్న ఎక్కువ పొందగలుగుతాడు.



గ్వాలియర్ సూటింగ్

GWALIOR FABRICS

విజయవాడ:— కిషన్‌చంద్ చెల్లారామ్ (ఇం) ప్రైవేట్ లిమిటెడ్, అలీదరోడ్, గవర్నర్‌పేట్, హైదరాబాద్. హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు:— కిషన్‌చంద్‌చెల్లారామ్ (ఇం) ప్రైవేట్ లిమిటెడ్, అలీదరోడ్, గవర్నర్‌పేట్, హైదరాబాద్ * మూడవ క్రాస్ & సైడ్ కార్పొరేషన్, గాస్‌మండి, మూడవ చేంబర్స్, సికింద్రాబాద్ * కందార్ టెక్స్‌టైల్స్, ఆబాక్‌బజార్, సికింద్రాబాద్.
రిటైల్ స్టోర్స్:— పోలా, మెయిన్‌రోడ్, కాకినాడ * చెల్లారామ్స్, ఎం.జి.రోడ్, సికింద్రాబాద్ * జాలారి వీరేశలింగం టెక్స్‌టోరియం జనరల్ బజార్, సికింద్రాబాద్ * టెరిన్సో, ట్రంక్‌రోడ్, నెల్లూరు, చెల్లారామ్స్, అలీదరోడ్, హైదరాబాద్ * గ్వాలియర్ స్టోర్స్, ఇక్షిర్‌బాగ్, హైదరాబాద్ * ఆకాష్‌దీప్, కోటిపవ్‌స్టాండ్, హైదరాబాద్ * గ్వాలియర్ ప్యాలెస్, అలీదర్‌సర్కిల్, స్టేషన్‌రోడ్, హైదరాబాద్ * ఆర్టెక్స్, జి.డి. హాస్పిటల్‌రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ * బారాయన్స్ గ్వాలియర్ పోరూస్, మెయిన్‌రోడ్, రాజమండ్రి * జమునాస్టోర్స్, 248—గాంధీరోడ్, తెనాలి * న్యూటెక్స్, [illegible] రోడ్, నెల్లూరు, * న్యూటెక్స్, బ్రాడీపేట, గుంటూరు * సన్‌టెక్స్, మెయిన్‌రోడ్, భీమవరం.
గ్వాలియర్ రేయాన్స్ సిల్క్ మా[illegible] నగర్, గ్వాలియర్